# తరంగాలు

## రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
18 ఏప్రిల్ 2025
సంపుటి : 288
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





## వక్ఫ్ చట్టానికి.. సుప్రీంలో బ్రేకులు

- వక్ఫ్ చట్టబద్ధతపై 'సుప్రీం' స్టేటస్ కో..!
- మే 5న మళ్లీ విచారణ..

న్యూఢిల్లీ,తరంగాలు

వక్ఫ్ చట్టబద్ధతపై సుప్రీంకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం రోజులు గడువు కోరగా.. సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. తదుపరి విచారణ వరకు అప్పటి వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై -మిగతా 2 లో



## తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్

హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక ప్రక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక ప్రక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 -మిగతా 2 లో



## రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా

రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది
గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం

న్యూఢిల్లీ

: గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) -మిగతా 2 లో



## తెలంగాణలో మారుబెనీ

రూ. 1,000 కోట్ల పెట్టుబడికి ఓకే




- జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం
- వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి
- ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం
- సీఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్, తరంగాలు

సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ -మిగతా 2 లో



## కాంగ్రెస్ నేతలతో బీజేపీ భయపడుతోంది

- అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు
- 2029లో బీజేపీకి నూకలు చెల్లినట్లే
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్, తరంగాలు

కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జీషీట్ కు నిరసనగా -మిగతా 2 లో



## ఆక్రమిత కాశ్మీర్ నుంచి ఖాళీ చేయండి

పాక్‌కు అల్టిమేటమ్ ఇచ్చిన భారత్

న్యూఢిల్లీ, తరంగాలు

కశ్మీర్ గురించి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం గట్టిగా జవాబు ఇచ్చింది. చట్టవిరుద్ధంగా ఆక్రమించిన కశ్మీం భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్ తో దాయాదికి ఉన్న సంబంధమని స్పష్టం చేసింది. ముందుగా ఆక్రమిత కాశ్మీర్‌ను కాళీ చేయాలని డిమాండ్ చేసింది. విదేశీ భూభాగం జీవనాడి ఎలా అవుతుందని, కశ్మీర్ భారత భూభాగం, అంతర్భాగమని -మిగతా 2 లో

## రాహుల్‌కు ఇమేజీని తట్టుకోలేకే బీజేపీ కుట్రలు

- హైదరాబాద్ ఈడి కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా
- మోడీ తీరుపై మండిపడ్డ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్
- బీజేపీ కుట్రల పార్టీ అన్న వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్,తరంగాలు

నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ -మిగతా 2 లో






## ఆయారామ్..గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే

ఇందిరాగాంధీ నుంచే ఫిరాయింపుల దుర్మార్గం
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,తరంగాలు

పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల సంస్కృతి తీసుకొచ్చిందే ఇందిరాగాంధీ అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ...ఫిరాయింపుల ద్వారా అపహాస్యం చేశారని అన్నారు. ఈ దేశంలో ఆయా రామ్.. గయా రామ్ ఫిరాయింపుల సంస్కృతిని తీసుకువచ్చింది హర్యానాలో నాటి ఇందిరా గాంధీ. 2004లో కాంగ్రెస్ పార్టీతో కలిసి మేం పోటీ- చేశాం. -మిగతా 2 లో

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

దాల్మియా సిమెంట్ ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ



అమరావతి, తరంగాలు

జగన్ అక్రమాస్తుల కేసులో కీలకపరిణామం చోటుచేసుకుంది. దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌అటాచ్ చేసింది. రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాలో 417 హెక్టార్ల -మిగతా 2 లో

## గాంధీలది త్యాగాల కుటుంబం

- వారిపై ఛార్జిషీట్ దుర్మార్గం
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ తరంగాలు

దేశాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించి, దేశంలో ప్రజాస్వామికంగా పరిపాలన -మిగతా 2 లో



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# తెలంగాణలో మారుబెనీ

(మొదటి తరువాయి)

ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ-లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం-టె-ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు- ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరపున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

# ఆక్రమిత కాశ్మీర్ నుంచి ఖాళీ చేయండి

(మొదటి తరువాయి)

తేల్చిచెప్పింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడారు పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ.. కశ్మీర్ విషయంలో మా వైఖరి సరైనది. ఆ ప్రాంతం మా జీవనాడి. దానిని మేం మర్చిపోలేమని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే భారత్ స్పందన వచ్చింది. ఈ అంశంలో మనదేశం ఎప్పటికప్పుడు తన వైఖరిని బలంగా వినిస్తోంది. కఆక్రమిత కాశ్మీర్ నుంచి పాక్ వెళ్లిపోవడమే ఇప్పుడున్న ప్రధాన డిమాండ్ అన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పొరుగుదేశం అక్కడ ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నడిపిస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు. అందుకే ఆ ప్రాంతంలో ఉగ్రవాద వ్యాపారాన్ని సాగిస్తోందన్నారు. ఇటీవల ఐరాస వేదికగా భారత్ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితిలో శాంతి పరిరక్షణ సంస్కరణలపై జరుగుతున్న చర్చల్లో జమ్మూకశ్మీర్‌పై అనవసర ప్రస్తావన తీసుకొచ్చిన దాయాదికి న్యూఢిల్లీ గట్టిగా చురకలంటించింది. భారత కేంద్రపాలిత ప్రాంతమైన కశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధి మరోసారి అనవసర వ్యాఖ్యలు చేశారు. ఇలా పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం వల్ల వారు చేసే చట్టవిరుద్ధ వాదనలు నిజమైపోవు. ఇలాంటి ప్రయత్నాలతో వారు ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరు. జమ్మూకశ్మీర్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఈ ప్రాంతంలోని కొంత భూభాగం ఇప్పటికీ పాక్ ఆక్రమణలోనే ఉంది. దాన్ని ఖాళీ చేయాల్సిందేనని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ హితవు పలికారు. ప్రపంచ ఉగ్రవాద కేంద్రంగా పాకిస్థాన్ గడించిన ఖ్యాతి.. ఆ దేశం ఎంత ప్రయత్నించినా పోదు. ఉగ్రదాడులకు పాల్పడినవారిని ఆ దేశం ఇప్పటికీ కాపాడుతోంది. ముంబయి ఉగ్రదాడుల కుట్రదారు తహవ్వుర్ రాణా అప్పగింత ఆ విషయాన్ని పాక్‌కు గుర్తుచేస్తుందని అని జైస్వాల్ అన్నారు.

# కాంగ్రెస్ నేతలతో బీజేపీ భయపడుతోంది

(మొదటి తరువాయి)

హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మల్సీ అద్దంఇక దయాకర్ విమర్శించారు. బ్రిటీష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ-పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన కుటుంబాన్ని ఈ రోజు కక్షపూరితంగా టార్గెట్ చేయడాన్ని అడ్డగొట్టాలని, ప్రజలు దీనిపై స్పందించాలని దయాకర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సొంత ఇల్లు లేకపోయినా, దేశాన్ని త్యాగాలు చేస్తూ సేవ చేస్తున్నారు. అలాంటి వారి పై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఒక్కటవుతారని హెచ్చరించారు. 2029లో బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి గద్దె దించి తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్ర దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని రాజకీయంగా తొలగించాలన్న కుట్ర అని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, అక్రమాలపై ప్రశ్నించే వారిని ఈడీ, ఐటీ- దాడులతో బెదిరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని దయాకర్ హెచ్చరించారు.

# రాహుల్‌కు ఇమేజీని తట్టుకోలేకే బీజేపీ కుట్రలు

(మొదటి తరువాయి)

నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన చేస్తోందని టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ఎదుట ఇటీ- కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందుకే ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష్య సాధింపు చర్యలేనని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. మోదీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటు-ంబం ఏనాడూ కేసులకు భయపడింది లేదని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరని చెప్పారు. మోదీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని అభివర్ణించారు. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని చెప్పారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ , సోనియా గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ - అమిత్ షాకి అలవాటుగా మారిందని విమర్శలు చేశారు. గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైందని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమనమైనవని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సంగారెడ్డి పోస్టాఫీస్ వద్ద టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు ధర్నా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీది క్షమించే గుణం.. మోదీ, అమిత్ షాలది కుట్ర గుణమని ఆరోపించారు.

# వక్ఫ్ చట్టానికి.. సుప్రీంలో బ్రేకులు

(మొదటి తరువాయి)

చేయబోమని కేంద్రం తెలిపింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కేసు విచారణను మే 5వ తేదీకి వాయిదా వేసింది. వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించొద్దని సర్వోన్నత న్యాయస్థానం కేంద్రానికి సూచించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరఫున వాదనలు వినిపించారు.ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉందన్నారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగా, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారన్నారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని తెలిపారు. మధ్యంతర ఉత్తర్వులపై స్టే విధించాలన్న అభిప్రాయంపై ఆయన స్పందిస్తూ.. చట్టంపై స్టే విధించడం కఠినమైన నిర్ణయమవుతుందని అభిప్రాయపడ్డారు. కోర్టు ఎదుట కొన్ని పత్రాలతో ప్రాథమిక సమాధానం దాఖలు చేసేందుకు వారం రోజులు సమయం కావాలని కోరారు. అప్పటి వరకు బోర్డు, కౌన్సిల్ నియామకం ఉండదని సొలిసిటర్ జనరల్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పందిస్తూ తాము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదని.. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునన్నారు. వాటిని తాము స్టే చేయబోవడం లేదన్నారు. మళ్లీ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ తమ వాదనలు వినాలని సీజేఐని కోరారు. వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని.. తాము ఎలాంటి నాయమకాలు చేపట్టబోమన్నారు. అప్పటి వరకు యథాతథ స్థితి కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ అంశంపై పిటిషన్లు దాఖలు కాగా.. అన్నింటిని పరిగణలోకి తీసుకోవడం అసాధ్యమని ధర్మాసనం పేర్కొంది. ఎవరెవరు వాదనలు వినిపించాలో.. న్యాయవాదులు తమలో తాము నిర్ణయించుకోవాలని.. తాము కేవలం ఐదు పిటిషన్లను మాత్రమే విచారిస్తామని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

# తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

(మొదటి తరువాయి)

పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి-కై-న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

# రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా

(మొదటి తరువాయి)

కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట -టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

# ఆయారామ్..గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే

(మొదటి తరువాయి)

26 మంది ఎమ్మెల్యేలు మా పార్టీ తరపున గెలిస్తే అందులో పది మందిని కాంగ్రెస్ పార్టీ గుంజుకుంది. తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్. మొన్నటికి మొన్న మా ఎమ్మెల్యేలను కూడా కాంగ్రెస్ గుంజుకుంది అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ పడగొట్టాల్సిన అవసరం లేదు. ప్రజల్లోనే తిరుగుబాటు వచ్చి కూలిపోతుంది. రేవంత్ రెడ్డి చేస్తున్న లుచ్చా పనులకు ప్రజలే బుద్ధి చెప్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి. రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా ఉండాలి. అలా అయితే మరో 20 ఏళ్ల వరకు ఎవరు కాంగ్రెస్‌కు ఓటు వేయరు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచన ఎజెండా మాకు లేదు. అవసరమైతే ఈ ప్రభుత్వాన్ని ప్రజలే రోడ్డుపై నిలదీస్తారు.. ఇంతకంటే పెద్ద పెద్ద నియంతల్ని ప్రజలు మట్టిలో కలిపారు అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఓ పిరికి సన్నాసి. దర్శనం వెంకటయ్య అనే ఒక దళిత వృద్ధున్ని తీసుకుపోయి జైల్లో పెట్టించాడు. సోషల్ మీడియా కంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉంది. ప్రజలు విమర్శిస్తే ఫీడ్ బ్యాక్ లాగా తీసుకోవాలి. అదే ప్రజాస్వామిక స్ఫూర్తి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

(మొదటి తరువాయి)

సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నాయని సీబీఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సీబీఐ 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది. రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు, రూ.55 కోట్లు- హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు- అభియోగం మోపింది. సీబీఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన అస్తులను అటాచ్ చేసింది.

# గాంధీలది త్యాగాల కుటుంబం

(మొదటి తరువాయి)

కొనసాగించిన కాంగ్రెస్ నాయకత్వం అవినీతికి పాల్పడదలుచుకుంటే వారి చేతిలో ఉన్న అధికారంతో గాంధీ కుటుంబం ఎక్కడో ఉండేదని అన్నారు. హైదరాబాద్ ఇడి కార్యాలయంముందు ధర్నాలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాజకీయంగా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు నరేంద్రమోదీ పాల్పడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ అగ్రనేతలు అడిగిన ప్రశ్నలకు మోదీ జవాబు చెప్పలేక కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కుట్రతో ఇలాంటి వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీల మీద ఆధారపడే మోదీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. మిత్రపక్షాలకు సంబంధించిన నేతలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా, రాజకీయంగా ప్రత్యర్థులను కక్ష సాధింపు చేసే ధోరణి మంచిది కాదని హితవు పలికారు.

# రద్దీ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు





**క్రైమ్ ప్రతినిధి ఉమ్మడి జిల్లా,17 ఎప్రిల్ (తరంగాలు).**
రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ చేసివున్న ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న నిందితుడుని హసన్‌పర్తి పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడి నుండి సుమారు 10లక్షల విలువ గల 18 ద్విచక్ర వాహనాలతో పాటు ఒక సెల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి కాజీపేట ఏసిపి తిరుమల్ వివరాలను వెల్లడిస్తూ ఈ రోజు ఉదయం హసన్‌పర్తి పోలీసులు హసన్‌పర్తి మండల కేంద్రంలో వాహన తనీఖీలు నిర్వహిస్తున్న సమయంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి పోలీసుల నిర్వహిస్తున్న తనీఖీలను గమనించి అక్కడి నుండి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు సదరు వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పాటు అతని వద్ద ద్విచక్ర వాహానానికి సంబంధించి ఎలాంటి అధారాలు లేకపోవడం పోలీసులు నిందితుడుని విచారించగా. జనగామ జిల్లా, చిలుపూర్ మండలం, ఫతేపూర్ గ్రామం, ప్రస్తుతం హనుమకొండ, గోపాల్‌పుర్‌లో నివాసం వుంటున్న గుగులోత్ చందు లాల్ (24), గత కొద్ది రోజులుగా తనకు డ్రైవింగ్ లైసెన్స్ లేనందున స్నేహితుడి లాగిన్ ఐడీతో జోమాటో,స్విగ్గీ,ర్యాపిడో సంస్థల్లో పనిచేస్తున్నాడు. వీటీ ద్వారా వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహానాలను చోరీ చేసి వాటిని విక్రయిస్తే వచ్చే డబ్బు జల్సాలు చేయాలనుకున్నాడు నిందితుడు. ఇందులో నిందితుడు తాను అనుకున్న ప్రకారం హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 7,హసనపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో 3,కెయూసి పరిధిలో ఒక ద్విచక్ర వాహానాన్ని చోరీ చేయడంతో పాటు నిందితుడు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ పరిధిలొ4, భువనగిరిలో2, హైదరాబాద్‌లో 1చోప్పున మొత్తం 18 ద్విచక్ర వాహానాలను చోరీ చేసాడు. నిందితుడు చోరీ చేసిన వాహానాలను అవకాశం చూసుకోని విక్రయించేందుకు తన భద్రపర్చుకున్నాడు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు నిందితుడి ఇంటి చోరీ అయిన ద్విచక్ర వాహానాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లుగా ఏసిపి వెల్లడిరచారు.నిందితుడిని పట్టుకొని చోరీకి గురైన వాహానాలను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమ్, ఏసిపి తిరుమల్, హసన్‌పర్తి ఇన్స్‌స్పెక్టర్ చేరాలు, ఎస్.ఐలు దేవేందర్,రవి, సిద్దయ్యలు, ఏఏఓ సల్మాన్ పాషా, హెడ్ కానిస్టేబుల్ వివేకనంద, కానిస్టేబుళ్ళు క్రాంతికుమార్, తిరుపతయ్య, భరత్‌కుమార్, దేవేందర్, మహేందర్, రమేష్,పూర్ణచారీ, రాజ్‌కుమార్, సొమన్న, ధనుంజయ,నాగరాజు, నవీన్‌లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అభినందించారు.

## తడిసిన వరి,మొక్కజోన్న,మిర్చి పంటలను ప్రభుత్వం మద్దతు ధర తో కోనుగోలు చేయాలి.

-ఎఐకెఎంఎస్ డిమాండ్ .



**పాలేరు ఆర్సీ 17 ఎప్రిల్ (తరంగాలు)**
కూసుమంచి మండలం అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) ఆద్వర్యంలో గురువారం ప్రతినిధి బృందం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది.ఈసందర్భంగా ఎఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు రైతులను కుదిపేస్తూన్నాయని ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతుంటే మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నిటపాలయిదని ఆవేదన వ్యక్తంచేశారు.తక్షణమే తడిసిన వరి, మొక్కజోన్న, మిర్చి పంటలను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, నష్టపోయిన వరికి 35 వేలు ,మొక్కజోన్న కి 25వేలు, మిర్చి కి50వేలు నష్టపరిహారం ఇవ్వాలని, ధాన్యం కొనుగోలు లో అవకతవకలు జరగకుండా చూడాలని,తారం పేరుతో,తేమ పేరుతో 5నుండి10 కేజీలు కట్ చేయాలని మిల్లర్లు చూస్తూన్నారని ఇప్పటికే రైతుల నుంచి తమ దృష్టికి వచ్చిందని అన్నారు.కొనుగొలు కేంద్రాల్లో రైతుల నుంచి తమ దృష్టికి వచ్చిన విషయాలను కూసుమంచి తహాశీల్దార్ కరుణశ్రీ కి వినతిపత్రం అందజేశారు. ఈకార్యాక్రమంలో ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు కలకొండ సురేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కూసుమంచి సబ్ డివిజన్ కార్యదర్శి ఐ.వెంకన్న, ఎఐకెఎంఎస్ మండల అద్యక్ష,కార్యదర్శి లు మాతంగి రామస్వామి,చేరుకుపల్లి వీరయ్య, నాయకులు చేపల రామయ్య, బత్తుల ఉప్పయ్య,నిమ్మల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు అండగా సమ్మన్న గౌడ్..



**-పద్మశాలి సామల వీరభద్రం కుటుంబానికి చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శ**

**-వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి 1 క్వింటా బియ్యం అందచేత**



**కేసముద్రం, ఏప్రిల్ 17, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ స్టేషన్ కు చెందిన సామల వీరభద్రం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలిసిన వెంటనే సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి 1 క్వింటా బియ్యాన్ని అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు వీరభద్రం తమ్ముడు సూరయ్య,వీరభద్రం భార్య ఉపేంద్ర, కుమార్తెలు జమున,ఉమా,కళ్యాణి, మమత,సమత లను పరామర్శించి,ఓదార్చి వారికి మా నుండి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి ఎవరి ఇంటిలోనైనా సరే విషాదం నెలకొన్న,అట్టి విషయాన్ని తనకు తెలిపిన వెంటనే స్పందించి తను అందజేస్తున్న సహాయ సహకారాలు మృతుల కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్నాయని పలువురు గ్రామస్తులు చెప్పుకొచ్చారు..ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నరసయ్య, మాజీ వార్డు సభ్యురాలు వనపర్తి లలిత, రాజా నాయక్, వెంకటమ్మ, సౌజన్య,సంగీత, సదానందం,మదన్,ధనమ్మ, ప్రవీణ్, మహేష్,మల్లేష్, పుష్ప,ప్రతిభ,నితిన్, కృష్ణ,రాము

## అంతిమయాత్రలో పాల్గొన్న సారంగపాణి



**నర్సంపేట/నల్లబెల్లి ఏప్రిల్ 17 తరంగాలు :**
నల్లవెల్లి మండలంలోని మేడపల్లి గ్రామ బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నడిగట్టు వెంకన్న తండ్రి నడిగట్టు సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి గురువారం సాంబయ్య మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం జరిగిన అంతమ యాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు మాజీ ఎంపీపీ ఉడుగుల ప్రవీణ్ గౌడ్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ తక్కెళ్ళపల్లి మోహన్ రావు మాజీ సర్పంచ్ లావుడ్య తిరుపతి రావుల సదయ్య తాళ్ల పెల్లి సుదర్శన్ చింతనూరి సూర్యనారాయణ పూజారి రవి రంజిత్ మురళితోపాటు పలువురు నివాళులు అర్పించారు.

## తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొవచ్చిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు




**తలకొండపల్లి.ఏప్రిల్ 17 తరంగాలు ప్రతినిధి.**
తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేవకి గార్డెన్ తేదీ 19-4-25 శని వారం రోజు మధ్యాహ్నం2 గంటలకుప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి ముఖ్య అతిథిగా మన శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి.విచ్చేయుచున్నారని. కావున తలకొండపల్లి మండలంలోని రైతులు సింగల్ విండో చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీసీసీ, డిసిసి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, తాజా మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ ఉప సర్పంచ్ లు సింగల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధసంఘాలఅధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నిర్ణీత గడువులోగా యువ వికాసం

# దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**-ముదిగొండ ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పరిశీలించిన**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 17(తరంగాలు) ఖమ్మం :**
నిర్ణీత గడువులోగా యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తెలిపారు.గురువారం ఇంచార్జి కలెక్టర్, ముదిగొండ మండల ఎంపిడిఓ కార్యాలయంలో యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పరిశీలించారు.ముదిగొండ మండలంలో ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం క్రింద ఎస్సి,ఎస్టీ, బీసి,మైనారిటీ,ఈబీసి,ఎంబీసీ అభ్యర్థుల నుంచి ఆన్ లైన్ ద్వారా 3280 దరఖాస్తులు,ఆఫ్ లైన్ ద్వారా 1955 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.మండలంలో ఇప్పటివరకు మొత్తం 1243 దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేసామని ఎంపీడీఓ శ్రీధర్ స్వామి ఇంచార్జీ కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ...నిర్ణీత గడువు లోగా మిగిలిన దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు.నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశ పెట్టిందని,దీని ద్వారా యువతకు ఉపాధి దొరికేలా యూనిట్ల ఏర్పాటు జరగాలని,ప్రతి మండలంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి మంజూరు చేసే యూనిట్ లక్ష్యాల ప్రకారం అభ్యర్థుల ఎంపిక ఉండాలని అన్నారు.లాభసాటి యూనిట్లను గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని,ఒకే రకమైన యూనిట్లు అధికంగా గ్రౌండ్ కాకుండా జాగ్రత్త వహించాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.అర్హులను ఎంపిక చేసిన తర్వాత వారికి అవసరమైన శిక్షణ అందించిన తర్వాత యూనిట్ గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు.మనం తిరస్కరించే దరఖాస్తుకు గల కారణాలను సైతం తెలియజేయాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు.అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా మండల తహసిల్దార్ సునీత ఎలిజబెత్, పంచాయతీ కార్యదర్శి,అధికారులు,తదితరులు ఉన్నారు.

## రఘునాథపల్లి ప్రెస్ కమిటీ ఎన్నిక



**రఘునాథపల్లి ఏప్రిల్ 17 ( తరంగాలు):** రఘునాథపల్లి మండల ప్రెస్ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రఘునాథపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా నాసగోని శ్రీనివాస్ గౌడ్. ప్రధాన కార్యదర్శి చిట్యాల స్వామి, కోశాధికారిగా ఇమ్మడిశెట్టి శివరాంలు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. ఈసందర్భంగా వారిని తోటి పాత్రికేయులు శాలువా కప్పి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ ప్రమాదానికి గురైన కారోబార్ మృతి



**రఘునాథపల్లి, ఏప్రిల్ 17 (తరంగాలు)** రఘునాథపల్లి మండలంలోని మేకలగట్టు గ్రామానికి చెందిన కారోబార్ వేల్పుల నాగరాజు మృతిచెందాడు. వివరాల ప్రకారం మేకలగట్టు గ్రామపంచాయితీలో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్న నాగరాజు ఈ నెల 5వతేదీన గ్రామంలో వీధిలైట్లు అమర్చుతున్న క్రమంలో ప్రమాదావశాత్తు విద్యుత్ షాక్ తగిలి క్రిందపడగా హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించారు. అతని ఆరోగ్య క్షీణించడంలో గురువారం మృతిచెందాడు. కాగా మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం వారోత్సవాలు



**జఫర్ గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 17,(తరంగాలు):** పోషణ పక్షం వారోత్సవాలో బాగంగా మండలం లోని హిమ్మత్నగర్ గ్రామం లో అంగన్వాడీ కేంద్రం.3. లో చిరు ధాన్యలా గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో గర్భిణీలకు, బాలింతలకు ఆకుకూరలు చిరు ధాన్యలు ఎక్కువ గా తీసుకోవాలని వాటిలో ప్రోటీన్స్ వుంటాయని ఐసీడీస్ సూపర్ వేజర్ టీ. అనిత అవగాహనా చేసారు. ఈ కార్యక్రమం లోఅంగన్వాడీ టీచర్. టీ రాజమణి,గర్భిణీలు, బాలింతలు, పిల్లలు,ఆయా తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి




**నర్సంపేట ఏప్రిల్ 17 తరంగాలు:** బీ ఆర్ఎస్ పార్టీ 25 వసంతం ం నిర్వహించారు ఈ సందర్భంగా వెంకట్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే విధంగా అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా రజతోత్సవ మహాసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ బండి రమేష్ మండల శ్రీనివాస్ పట్టణ కమిటీ బాధ్యులు అప్పాల సుదర్శన్ రావుల సతీష్ రాయరాకుల సారంగపాణి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాయిని వేణు చంద్, పట్టణ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు పైసా ప్రవీణ్, ప్రచార కార్యదర్శి బీరం అనంతరెడ్డి సోషల్ మీడియా ఇన్చార్జి నల్ల రవీందర్ తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి





**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 17,(తరంగాలు:** ఈ నెల 27వ తేదీన వరంగల్ లో జరిగే బీ అర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కోసం స్టేషన్ ఘనపూర్, జఫర్ ఘడ్ మండలాల సన్నాహక సమావేశాలు ఆయా మండల కేంద్రాలలో జరిగాయి.ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, జనగాం శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెండు మండలాల క్లస్టర్ ఇన్చార్జిలు మండల నాయకులు వారు బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం సిద్ధం చేసిన నివేదికను డాక్టర్ రాజయ్యకి, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డికి చూపించారు.డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం త్యాగాలకు పుట్టినిల్లు ఆనాడు టిఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుండి అనగా 2004 నుండి ఇప్పటివరకు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురుతూనే ఉంది ప్రతిసారి గులాబీ జెండాకు వెన్నుదన్నుగా మన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం నిలబడింది ఇప్పుడు కూడా బీఆర్ఎస్ రజతోత్సవ సభలో రెండు మండలాల నుండి సుమారుగా 6000 మందికి తగ్గకుండా పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు.రాబోవు రోజుల్లో మీరు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు,నేను పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎప్పుడూ మీకు అండగా ఉంటాము అని అన్నారు.అనంతరం డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2004 నుండి 2024 వరకు కడియం చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. శిలాఫలకంపై కడియం పేరు చూపిస్తే ముక్కు నెలకు రాస్తా అంటూ వ్యాఖ్యానించారు.పల్లా మాట్లాడుతూ, ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసిన కడియం బూతులు మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. దేవాదుల ప్రాజెక్టు కడియం సృష్టి అంటూ ఆయన చెబుతుండటం తప్పుడు ప్రచారమని అన్నారు. దేవాదులలో రాయి పడిందే తప్ప, తట్టెడు మట్టికూడా తీయలేరు. అలాంటి వారు ప్రాజెక్టు సృష్టికర్తలవుతారా?" అని నిలదీశారు.అలాగే స్టేషన్ ఘనపూర్ ప్రాంతానికి కడియం ఒక్క ఎకరానికి కూడా నీళ్లు తేలేదన్నారు. దేవాదుల ద్వారా నీళ్లిచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. కాంగ్రెస్ 40 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చింది. కేసీఆర్ ప్రభుత్వం అయితే 5 లక్షల ఎకరాలకు పైగా సాగు నీరందించింది.అని వివరించారు.800 కోట్ల అభివృద్ధి అన్నది కడియం డొల్లతనం. 30 శాతం పంటలు ఎండిపోయిన వాస్తవాన్ని ఒప్పుకోకపోవడం సిగ్గు అని అన్నారు.కడియం బినామీల పేరుతో కాంట్రాక్టులు తీసుకున్నారని, ఆయన అల్లుడి పాత్రపైనా ప్రశ్నలు లేవనెత్తారు. "తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదు కాబట్టి కడియంపై ఒక్క కేసు కూడా లేదు. అని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మారాపాక రవి, మండల ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పల్లెపాడు జైపాల్ రెడ్డి కోఆర్డినేటర్ కడారి శంకర్,సోమిరెడ్డి, బిక్షపతి, పెంతలా రాజకుమార్, ధనుజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్ ,మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతి నిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి.

**-కుర్చీలకు పరిమితమైన వ్యవసాయ అధికారులను సస్పెండ్ చేయాలి.**

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్.**

**-అకాల వర్షానికి నష్టపోయిన వరి, మొక్కజొన్న రైతాంగాన్ని ఆదుకోవాలి భారత కమ్యూనిస్టు పార్టీటమార్క్సిస్టుఊసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.**







**చెన్నారావుపేట ఏప్రిల్ 17 (తరంగాలు)** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం మంగళవారం ఉప్పరపల్లి గ్రామంలో అకాల వర్షానికి నీలమట్టమైన వరినీ, తడిసిన మొక్కజొన్నలను సిపిఎం ఆధ్వర్యంలో వారు పరిశీలించారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ మాట్లాడుతూ ఆరు కాలం కష్టపడి పంట చేతికొచ్చే క్రమంలో అకాలవర్షం పడడంతో రైతుకు కన్నీరే మిగులుతున్నాయని ఆవేదన చెందారు, ప్రభుత్వం రైతులకు జరిగిన నష్టాన్ని అంచనవేసి నష్టపరిహారం అందించడంలో విఫలమైందని ఆయన అన్నారు, ఎల్లవేళలా రైతుల యొక్క కష్టాలను, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లే వ్యవసాయ అధికారులు కుర్చీలకే పరిమితమై చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు, కుర్చీలకే పరిమితమవుతున్న వ్యవసాయ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు, మొక్క జొన్నలకు 3000 రూపాయలు గిట్టుబాటు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, ప్రభుత్వం తక్షణమే పంట నష్టాన్ని అంచనావేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు,ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెరుమాండ్ల అమరేందర్ రెడ్డి, కుక్కల రాజు, రైతులు ఎండి భాషమీయ, లంకలపల్లి రాజాలు,రాములు, దొనకొండ భూపాల్ రెడ్డి, పప్పు శ్రీపాల్, కుక్కల రాజు, అందే వీరేశం, మోర శంకర్, గుల్లపల్లి బాబు, కుక్కల కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేయడం హర్షణీయం

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**






**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 17(తరంగాలు) ఖమ్మం :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కేంద్రంలోని శ్రీ వాసవి భవన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకోచ్చిని ధరణి పోర్టల్ రైతులకు ఉపయోగపడలేదన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా రాహుల్ గాంధీ ధరణి పోర్టల్ రద్దు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు.ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తీసుకు వచ్చామని చెప్పారు. భూభారతి చట్టంతో రైతులకు సంబంధించి సమస్యల పరిష్కారం సులువుతుందని అన్నారు. గతంలో ధరణి చట్టంలో ఇలాంటి అవకాశం లేక కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేది కాగా కొత్త చట్టం ద్వారా ప్రతి డిసెంబర్లో గ్రామ రికార్డును ముద్రిస్తారన్నారు. భూభారతి చట్టం అమలుకు నేలకొండపల్లి మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం హర్షనీయన్నారు. భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ శ్రీజ,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి,ఆర్.డి.ఓ.నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతనోత్సవ -25 పోస్టర్ ఆవిష్కరణ...





**పాలేరు ఆర్సీ 17 ఎప్రిల్ (తరంగాలు).**

పాలేరు నియోజకవర్గంలోని పొన్నెకల్లు లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 24న జరిగే జాతీయస్థాయి టెక్నికల్ అండ్ కల్చరల్ ఫెస్ట్ శ్రీ చైతనోత్సవ -25కి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాలలో నృత్య ప్రదర్శనలు విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ మల్లంపాటి శ్రీధర్, శ్రీవిద్య మాట్లాడు. ఈ శ్రీ చైతనోత్సవ -25 లో భాగంగా బ్లడ్ డొనేషన్,అనాధాశ్రమాల సందర్శన వంటి సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను



వెలికి తీయడానికి ఈ శ్రీ చైతనోత్సవ -25 ఎంతో దోహదపడుతుందని తెలిపారు, ఈ శ్రీ చైతనోత్సవ - 25 కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ మంత్రివర్యులైన శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి , ముఖ్య అతిథిగా , ఎం పి రఘు రామిరెడ్డి , సి బి ఐ మాజీ శ్రీ జేడీ లక్ష్మీనారాయణ మరయు విద్యారంగ ప్రముఖులు, సినీ రంగ ప్రముఖులు, సాఫ్ట్వేర్ కంపెనీల అధిపతులు విచ్చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డీన్ డాక్టర్ వి సుదర్శన్, ట్రేనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్,ఏవో వైశాలి, వివిధ విభాగాల అధిపతులు చిరంజీవి, శ్రీకుమార్, హరి ప్రసాద్, మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ ఓనర్లను ప్రోత్సహిస్తున్న నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి.?

**-అధికార పార్టీ నాయకులు ఏం చేస్త్రరు అంటున్న ప్రజలు!..**
**-పండ్లు పండ్లు అంటూ అమ్ముతున్న బెల్ట్ షాప్యజమానులు...!**
**-దానికి వంట పడుతున్న ఎక్సేంజ్ అధికారులు.**
**-మరి చెన్నారావుపేట మండల అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ఎందుకు.**

**చెన్నారావుపేట ఏప్రిల్ 17 (తరంగాలు)**

చెన్నారావుపేట మండల కేంద్రంలోని మూడు బ్రాండ్ షాప్ ల యజమానులు కుమ్మక్కై ఆయా గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఒక్కొక్క గ్రామంలో 10 నుండి 20 వరకు బెల్ట్ షాపుల వరకు కొనసాగిస్తూ వారి వ్యాపారాన్ని మూడు పూవులు ఆరు కాయలుగా అభివృద్ధి చేయిస్తూ నిరుపేద కుటుంబాలను అగమ్య గోచారంలో పడవేస్తున్న సంఘటన జరుగుతుంది.కానీ



ప్రస్తుత గవర్నమెంటు అయినటువంటి ప్రజా ప్రతినిధులు నిసిగ్గుగా ఎలా చూస్తూ ఊరుకుంటున్నారో వారికే తెలవాలి. ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్న క్రమంలో వారు ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.చెన్నారావుపేట మండల కేంద్రంలో ప్రస్తుతం చెప్పిన మూడు బ్రాండ్ షాపుల్లో ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని నిరూపించి పత్రికల్లో ప్రచురించిన ఇప్పటివరకు స్పందించకపోవడంపై ఈ విషయమై ఎక్స్చేంజ్ ప్రొఫెషనల్ డిపార్ట్మెంట్ కమిషనర్ శ్రీధర్ కి మరియు నర్సంపేట నరేష్ రెడ్డికి మరియు ఎస్సై శర్వాణికి విషయం తెలిపిన ఇప్పటివరకు స్పందించకపోవడంపై మండల ప్రజలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. ఇప్పటికైనా. బెల్ట్ షాపులను బంద్ చేసి నిరుద్యోగులైన ఉద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించి తగిన పారిశోతకం చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి మరియు ఇలాంటి తాగుబోతులను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని చెన్నారావుపేట మండల ప్రజలు కోరుతున్నారు.

## హైదరాబాద్‌లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలి

**కమర్షియల్ మార్కెటింగ్ కోసం అందాల పోటీలు**
**మహిళా విద్యార్థుల,యువజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 17(తరంగాలు) ఖమ్మం:**

హైదరాబాద్ వేదికగా మే నెలలో నిర్వహించనున్న మిస్ వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలని తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పి ఓ డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.శిరోమణి, ఐ ధ్వా రాష్ట్ర నాయకులు బుగ్గ వీటి సరళ,ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి జానికి, పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ పి వై ఎల్ జిల్లా నాయకులు రవీందర్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీర్, ఏఐవైఎఫ్ శ్రవణ్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.మిస్ వరల్డ్ అందాల పోటీలను వ్యతి రేకిస్తూ వామపక్ష మహిళా,విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం పెవిలియం గ్రౌండ్.నుండి.పత బస్టాండ్.వరకు.ర్యాలీ గా వెళ్ళి బస్టాండ్ నందు ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు పాల్గోని మాట్లాడుతూ కమర్షియల్ మార్కెటింగ్ కోసం అందాల పోటీలను తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అన్నారు.బహుళ జాతి కంపెనీలకు రాజకీయ నాయకులకు స్త్రీ ఒక అంగడి వస్తువుగా మారిందన్నారు.అందమంటే శ్రమైక జీవన సౌందర్యమే కొలతల ద్వారా అందాన్ని నిర్ణయించడం వారి



ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అని వారు ప్రభుత్వన్ని విమర్శించారు.తక్షణమే ప్రభుత్వం ఈ ఆలోచన మానుకోవాలని హితవుపలికారు.దేశంలో రాచరిక వ్యవస్థ ఏర్పడిన తర్వాత మహిళలను అణచివేయడం ప్రారంభించారని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత స్త్రీ పురుషులకు సమాన హక్కులు కల్పించారని పేర్కొన్నారు.కానీ పెట్టుబడిదారీ వ్యవస్థ మరోసారి మహిళను బానిసగా చూడటం ప్రారంభమైందని అన్నారు.ఆడపిల్లలను అందమైన వస్తువుగా చూపిస్తూ మార్కెటింగ్ వ్యవస్థ విస్తృతికి ఉపయోగిం చుకుంటున్నారని కార్పొరేట్ పై మండి పడ్డారు. ఆడపిల్లలను ఓ శాస్త్రవేత్త, వ్యాపారవేత్త, సంఘసంస్కర్త, విద్యావేత్తగా చూపించాల్సి ఉండగా, కమర్షియల్ మార్కెటింగ్ కోసం అందాల పోటీలను నిర్వహిస్తూ మరోసారి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు.హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు అలాంటి సాంకేతాలనిస్తుందని,దానిని విరమించుకునేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు.72వ మిస్ వరల్డ్ అందాల పోటీలు కాస్మోటిక్ కంపెనీలకు వేలాది కోట్ల లాభాలను చేకూర్చేందుకు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.ఈ



పోటీల వల్ల మహిళలకు ఎలాంటి ఉపయోగం లేదని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం అందుకు రూ. 250కోట్లు ఖర్చుచేయడం అర్థరహితమని అన్నారు. కొలతల ద్వారా అందాన్ని నిర్ణయించడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అని విమర్శించారు. తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాన్నారు. పివోడబ్ల్యూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జి లలిత,ఆవుల మంగతాయి,టి ఝాన్సీ ప్రతాపనేని శోభ,నిర్మల,ఇస్లావత్ స్వాతి,కవిత,బుజ్జి,ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మెరుగు రమణ,బండి పద్మ నాయకులు మాచర్ల భారతి,మునిషా బేగం,పి. సుమతి,పి.ప్రభావతి,కె.అమరావతి,బి.అజిత,ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా నాయకులు తాటి నిర్మల పోటు మమత,రాంబాయి,పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పరకాల లక్ష్మి,నాయకులు కల్పన పిడిఎస్ యు అధ్యక్ష ,లక్ష్మణ్,సందీప్ పి వై ఎల్ జిల్లా నాయకులు రవీందర్,అశోక్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ నాయకులు వినోద్,త్రినాథ్,సుశాంక్ డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రమేష్,రమేష్,వీరబాబు శ్రీను,రమణ,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలి కుంటూ టీకాలు



**చెన్నారావుపేట ఏప్రిల్ 17 (తరంగాలు)**



గురువారం ఉప్పరపల్లి గ్రామంలో పశువులకు ఉచితముగా గాలి కుంటూ టీకాలను వేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలోరైతులను ఉద్దేశించి డాక్టర్ రాధిక మాట్లాడుతూ పశువులకు సరైన సమయం లో టీకాలు వేయించడం వలన రోగాల బారి నుండి రక్షించవచ్చు అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక,గోపాలమిత్ర కల్లేపు ప్రసాద్,రైతులు పాల్గొన్నారు

## భూ భారతి ఫోర్టల్ అవగాహన సదస్సు విజయవంతం చేయాలి

**కూసుమంచి తహశీల్దార్ కరుణశ్రీ**




**పాలేరు ఆర్సీ, 17 ఎప్రిల్ (తరంగాలు).**

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి తహశీల్దార్ కరుణశ్రీ.భూ భారతి చట్టం మరియు నిబంధనలపై అవగాహన సదస్సు పాలేరు లోని . బి వి ఆర్ ఫంక్షన్ హాల్ నందు 19.శనివారం రోజు న ఉదయం 9 గం.ల నుండి 12 గం.ల వరకు నిర్వహించబడును. కావున, కూసుమంచి మండల ప్రజలందరూ భూ భారతి చట్టం మరియు నిబంధనలపై అవగాహన సదస్సుకి హాజరు కావాలని కోరడమైనది.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 17, (తరంగాలు):**



మండలం లోని సూరారం గ్రామంలో యాకయ్యగా మరణించగా వారి పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యుల పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.వారితో పాటు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దళిత నాయకుల జయంతి రోజు స్కూల్ నడిపిన యాజమాన్యాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 17(తరంగాలు) ఖమ్మం:**

ఖమ్మం పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి రోజైన ఏప్రిల్ 5వ తారీఖు స్కూల్ నడిపిన ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాల పైన చట్ట పరమైన చర్యలు తీసుకోని,శిక్షించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ పోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు అన్నారు.ఈరోజు ఖమ్మం విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఉన్న సూపరెండెంట్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుల కొరకొప్పు రామారావు మాట్లాడుతూ....ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వం నుండి వచ్చే సెలవలు కచ్చితంగా అమలు చేయాలని,అమలు చేయ్యని స్కూల్స్ పైన,యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారు లను డిమాండ్ చేశారు.ప్రతి సెలవు దినాన్ని కచ్చితంగా అమలు చేయాలని,సెలవు దినాల్లో స్కూల్స్ నడపటం యాజమాన్యాలకు పరిపాటిగా మారిందని దీని ఖండిస్తున్నామని అన్నారు.జగ్జీవన్ రావ్ పుట్టిన జనం సందర్భంగా పనిచేసిన న్యూ విజన్,హార్వెస్ట్,ఇన్ ఫీల్డ్, బిబిఎం,ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మట్టే గురుమూర్తి, శ్రీనివాసరావు డేవిడ్,విజయ్,రాంబాబు పాల్గొన్నారు.

## మృతుల దహన సంస్కారాలకు ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సహాయం.





**మాడుగుల. ఏప్రిల్ 17. తరంగాలు ప్రతినిధి.**

రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండల పరిధిలోనినాగిళ్ళ గ్రామనికి చెందిన గుడిగ పెంటయ్యమరియు పల్లెటి జిట్టా మైసయ్య అనారోగ్య కారణంగా మృతి చెందారు.ఈ విషయంతెలుసుకున్నతెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3000 మరియు బి ఆర్ ఎస్.పార్టీయువనాయకులు పాలకూర్ల రాజు గౌడ్ 3000 రూపాయలుబాధితకుటుంబానికి అందజేయడంజరిగింది.ఈ కార్యక్రమంలో పాలకూర్ల రాజు గౌడ్, వడ్డేమోని శేఖర్,సాట్టు మహేష్ పాలకూర్ల వెంకటయ్య గౌడ్ సురమళ్ళ చెన్నయ్య, చాట్ల యాదయ్య, బొల్లు కృష్ణ,చాట్ల కృష్ణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి లో వీధి కుక్కలు 9 మంది పై దాడి



**కేసముద్రం, ఏప్రిల్ 17, (తరంగాలు)**

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో వీధి కుక్కలు బీభత్స వాతావరణాన్ని సృష్టించాయి. ఏకంగా ఉప్పరపల్లి లో సుమారు తొమ్మిది మందిపై విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వృద్ధులు, మహిళలు, పశువులు అలాగే ప్రజలపైకి ఎగబడి గాయపరిచాయి. రోజువారి సాధారణ పనులలో గ్రామ ప్రజలు నిమగ్నమై ఉండగా కుక్కలు వాడ వాడ తిరుగుతూ విచక్షణ రహితంగా గాయపరిచాయి .దీంతో క్షతగాత్రులను క హుటాహుటిన మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఏకకాలంలో మనుషులపై కుక్కలు రెండు మూడు దాడి చేయడంతో ప్రజలు తీవ్రంగా గాయపడడం జరిగింది. కుక్కల బెడదతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పట్టుకొని బిక్కుబిక్కుమంటున్నారు.అధికారులు వెంటనే స్పందించి కుక్కలపై సరైన చర్య తీసుకుని ప్రజలకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా వారు వేడుకుంటున్నారు.

## పదేళ్ల కేసీఆర్ పాలనలో గ్రామాలు

# పట్టణాలు అభివృద్ధి చెందాయి.





**-ఆరు గ్యారెంటీల మాయ మాటలతో ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.**

**-అందరికీ అండగా ఉంటాం. బీఆర్ఎస్ తిరిగి మళ్లీ అధికారంలోకి వస్తుంది**

**-బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలి రండి.**

**పాలేరు ఆర్సీ 17ఏప్రిల్ (తరంగాలు )**

పాలేరు నియోజకవర్గ స్థాయి పార్టీ సన్నాహక సమావేశం లో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తాగుకి, సాగుకి నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న రోజుల్లో మన నాయకుడు కేసీఆర్ ,, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో అధికారం చేపట్టిన తరువాత రైతులు, బడుగు బలహీన వర్గాలు, పేదవాడి కష్టాలు తీరాలని, రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కేసీఆర్ కంకణం కట్టుకొని పదేళ్లల్లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ తెలిపారు. గురువారం తిరుమలాయపాలెం మండలం లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సన్నాహకం లో



జరిగిన పాలేరు నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతులు ఆనందంగా పంట సాగు చేశారని రాష్ట్రం అభివృద్ధిలో పరుగెడుతున్న సమయం లో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో మాయమాటలు, మోసపు మాటలు చెప్పే సరికి ప్రజలు కూడా మోసపోయారని పేర్కొన్నారు. ఎన్నికల్లో వాళ్ల ఇచ్చిన హామీలు ఉచిత బస్సు తప్ప మరే హామీ అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు ఇస్తామన్న రెండువేల ఐదువందల రూపాయల సాయం సహా ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువత కు ఇచ్చిన హామీలు, ఆడబిడ్డ పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం ఇవ్వకుండా అన్ని వర్గాల వారిని మోసం చేశారని తెలిపారు. ఆరు గ్యారెంటీల పేరుతో అందరినీ మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. పొరపాటు జరిగిపోయిందని ప్రజలు తెలుసుకున్నారని పార్టీలకు అతీతంగా కేసీఆర్ పాలనతోనే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజల్లో చర్చ జరుగుతుందన్నారు. వరంగల్ లో జరిగే సభలో కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు దిశానిర్దేశం చేసే ప్రసంగం ఉంటుందని ప్రజలందరూ తప్పకుండా రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమని గెలుపు చూశాం, ఓటమి చూశామని ప్రజల ఆశీర్వాదం తో అదే పాలేరు లోఓడినప్పటికీ అందరికీ అండగా ఉంటామని మళ్లీ తిరిగి రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని స్పష్టం చేశారు. 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎంపీ నామ నాగేశ్వరావు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, తాళ్లూరు జీవన్ కుమార్, ఉప్పలపాటి వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య , మాజీ జడ్పిటిసి వరప్రసాద్, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, ఆసిఫ్ పాషా, మల్లీడి వెంకన్న, కొండబాల వెంకన్న, లక్ష్మణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మూడు చెక్కలపల్లి లో దారుణ హత్య

## పోలీసుల అదుపులో నిందితులు

**నల్లబెల్లి/ ఏప్రిల్ 17 తరంగాలు:**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మూడు చెక్కలపల్లి గ్రామంలో ఐదు సంవత్సరాల క్రితం జంపయ్య వ్యవసాయ భూమి కొన్నాడు . ఈ క్రమంలో డబ్బు అవసరం ఉండి బానోత్ కొమ్మాలు కు చెప్పి ఎక్కడైనా అప్పు ఇప్పించమని చెప్పగా, అతను సరే అని ఒప్పుకొని అతనికి పరిచయం ఉన్న వ్యక్తి దగ్గర నుంచి, మధ్యవర్తిగా ఉండి అతనికి 50,000/- రూపాయలు అప్పుగా ఇప్పించినాడు. మరల జంపయ్య ఇంటి నిర్మాణం కోసం డబ్బులు అవసరం ఉండి బానోత్ కొమ్మాలు ను అడగగా మరల మధ్యవర్తిగా ఉంటూ డబ్బులు ఇప్పించినాడు. జంపయ్య అవసరం ను ఆసరాగా తీసుకొని కొమ్మలు జంపయ్య భార్య ను శారీరకంగా లొంగ తీసుకున్నాడు.



విషయం తెలుసుకొని జంపయ్య పెద్ద మనుసుల సమక్షంలో పిలిపించగా గ్రామ పెద్దమనుషుల గ్రహించి బానోత్ కొమ్మాలు ది తప్పు అని చెప్పి, కొమ్మాలు ఇప్పించిన డబ్బులలో 70000/- రూపాయలు జరిమానా విధించినారు. ఈ క్రమంలోనే బానోత్ జంపయ్య తన పరువు పోయింది అని అనుకొని ఏ విధంగానైనా కొమ్మాలును చంపాలని భార్య విజయ , ఇద్దరు కలిసి కొమ్మలు ను ను చంపాలని నిర్ణయించుకున్నారు. కొమ్మలు ను చంపుటకు రెండు ఇనుప కత్తులు తయారు చేసుకో ని పథకం ప్రకారం తేది: 12.04.2025 రోజున నిదితురాలు మృతునికి ఫోన్ చేసి పథకం ప్రకార నిందితులు కత్తులను తీసుకొని మొక్కజొన్న చేనులో కి వెళ్ళి వెనుక వైపు నుండి వచ్చి వీపు భాగంలో కుడివైపు కత్తితో పొడిచినారు.కొమ్మాలు హత్య కేసులలో అన్ని కోణాలలో సమగ్ర దర్యాప్తు చేసిన తర్వాత పోలీస్ లు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపనైనది. నిందితులు హత్యకు వాడిన రెండు ఇనుప కత్తులను అతనితో మాట్లాడడానికి ఉపయోగించిన సెల్ ఫోన్ ను, వారు ఉపయోగించిన బండిని స్వాధీన పరచుకొని రిమాండ్ కు తరలించారు.

# పాలేరు కదం తొక్కాలే,వరంగల్ దద్దరిల్లాలే

### ఎంపీ వద్దురాజు రవిచంద్ర

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 17(తరంగాలు) ఖమ్మం :**

తిరుమలాయపాలెం :బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కదం తొక్కాలని..గులాబీ సైన్యం కవాతుతో వరంగల్ దద్ధరిల్లాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.రజతోత్సవ సభకు సన్నాహకంగా గురువారం సాయంత్రం తిరుమలాయపాలెం లో పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి హాజరైన వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలి,ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్ పాలన కేవలం ఏడాది లోనే ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని, బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తాము ఏం కోల్పోయామో ప్రజలంతా గ్రహించారని అన్నారు.రేవంత్ సర్కార్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో అత్యుత్సాహం ప్రదర్శించి,అడవులను ధ్వంసం చేసి సుప్రీంకోర్టు చీవాట్లు తినాల్సి వచ్చిందన్నారు.నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు అత్యుత్సాహం చూపి..కేసులు పెట్టి నిర్భంధాలకు గురిచేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు.వరంగల్ సభ తర్వాత బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించబోతోందని,సభ్యత్వ నమోదు,గ్రామస్థాయి కమిటీల నియామకం



జరపబోతోందని అన్నారు.రజతోత్సవ సభను సక్సెస్ చేయడంలో పాలేరు నియోజకవర్గ పార్టీ శ్రేణులు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు .పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు రాజకీయాలకు అతీతంగా,ఎవరు వచ్చినా పనులు చేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనకు ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు మధ్య తేడా ఏంటో ప్రజలందరికీ అర్థం అయ్యేలా చెప్పాలని కార్యకర్తలకు సూచించారు.రజతోత్సవ సభ



విజయవంతం కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్ధేశం చేశారు.సభలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు సూధన్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య,మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి,మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న,బెల్లం వేణు,ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య,మాజీ ఎంపీపీలు బెల్లం ఉమా,మాజీ జెడ్పీటీసీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచార ముఠా ను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



**నర్సంపేట/ ఏప్రిల్ 17 తరంగాలు**
నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమ్మదగిన సమాచారం మేరకు నర్సంపేట లోని ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను మరియు విటులను వరంగల్ టాస్కోర్స్ పోలీసులు రైడ్ నిర్వహించి అరెస్టు చేశారు.వివరాల లోకి వెళ్ళగా నర్సంపేట లో, వరంగల్ జిల్లా కు చెందిన ఒక మహిళ తన ఇంట్లో ఇతర ప్రాంతాల నుండి మహిళలను రప్పిచ్చి కొంతకాలంగా అత్యంత రహస్యంగా ఎవరికి అనుమానం రాకుండా సులభంగా డబ్బులు సంపాదించాలని వ్యభిచారం చేయిస్తుంది. ఈ క్రమంలో విక్రమ్,కొయ్యల రమేష్, , భానోజీపేట కొయ్యల నితిన్ భానోజిపేట వీరు ఇద్దరు మహిళతో ఒప్పందము కుదుర్చుకొని వ్యభిచారం చేస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడ్ చేసి బాధిత మహిళలను కాపాడి, నిర్వాహకురాలు అయిన . గిన్నారపు ఉమ ను విచారణ నిమిత్తం నర్సంపేట పోలీసులకు అప్పగించడమైనది.సీజ్ చేసినవి సెల్ ఫోన్స్.-5, డబ్బులు-2750,కండోమ్ పాకెట్స్ -1000

4. డిస్కావర్ బైక్
5. హెచ్ ఐ వి పరీక్ష నిర్ధారణ కిట్స్-29

పట్టుకొన్నారు.

మధుసూదన్, ఎసిపి, టాస్క్ ఫోర్స్ ఆఫ్ పోలీస్, మాట్లాడుతూ ఎవరైనా ఆర్గనైజ్డ్ గా ఏర్పడి మహిళలతో వ్యభిచారం చేయించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని, ఇదే వృత్తిగా చేసుకొని రూములు తీసుకొని వ్యభిచారం చేస్తూ పదే పదే దొరికిన నిర్వాహకులపై పి డి చట్టము అమలు చేయబడునని హెచ్చరించినారు. హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసినందుకు కె. శ్రీధర్, ఇన్స్పెక్టర్ టాస్కోర్స్, టీం మెంబెర్స్ డబ్ల్యూ ఏ ఎస్ ఐ రాజేశ్వరి హెడ్ కాన్స్టేబుల్ ఓ. కృష్ణ, కానిస్టేబుల్స్ బి.రాజు, కె. నరేష్ మరియు ఎం. గణేష్ లను టాస్కోర్స్ ఏసిపి మధుసూదన్ గారూ అభినందించారు.

## కోటగుళ్లలో చెల్పూర్ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి పూజలు





**గణపురం ఏప్రిల్ 17 తరంగాలు:**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో చెల్పూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## కాంగ్రెసు నాయకులకు ఈడీ అంటే ఎందుకు భయం

**తప్పు చేయకుంటే నిజానిజాలు కోర్టులో తేల్చుకోవచ్చుగా**

**తప్పు లేకపోతే భయమేందుకు కాంగ్రెసు పార్టీ ధర్నాలు చేయడం ఎందుకు**



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 17 తరంగాలు:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి యాదవ్ పత్రికల వారితో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులకు ఈడి అంటే ఎందుకు భయం.తప్పు చేయకుంటే నిజ నిజాలు కోర్టులో తేల్చుకోవచ్చుగా, రాహుల్ సోనియా గాంధీ ఈడి ఇంక్వైరీకి ఎందుకు వెళ్ళలేదు. వారి నాయకులు కార్యకర్తలతోటి ఎందుకు నిరసనలు చేపిస్తున్నారు అని అన్నారు.మీ నాయకులు నిజాయితీపరులైతే చట్టానికి లోబడి ఎంక్వయిరీ చేయమని చెప్పాలి తప్పును కట్టుపుచ్చుకోవడానికి మీరు నిరసనలు చేసి బిజెపిని మోడీని భయపెట్టాలని చూసిన భయపడే వారు ఎవరూ లేరు. చట్టం పని చట్టం చేసుకుంటూ పోతుంది. శిక్షలు ఎవరు తప్పించుకోలేరు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే నిర్ణేతలు అంటున్న బిజెపి యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి.

## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 17 తరంగాలు:**
నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా ఏఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడానికి నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య . ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని త్యాగాల గాంధీ కుటుంబంనికి చెందిన రాహుల్ గాంధీ, సోనియా గాంధీకి దేశంలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక, రాహుల్ గాంధీ ప్రభంజనాన్ని తట్టుకోలేక, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని పార్లమెంట్లో పోరాటం చేస్తుంటే,అక్రమంగా ఈడి దాడులు, కేసులు పెట్టడం త్యాగాల కుటుంబన్నీ రోడ్డు పాలు చేయడం బాధాకరమన్నారు. మోడీ మతోన్మాద శక్తుల తోటి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని రక్షించి, రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని, అందుకనే కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు గ్రామాలలో పల్లెలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమంతో ముందుకెళ్తున్నారని అన్నారు. రాబోయే రోజులలో మోడీకి అమిత్ షాకు బుద్ధి చెపుతామని హెచ్చరించారు.

## ఇంటి పై కప్పు లేచిపోవడంతో తప్పిన ప్రమాదం





**చెన్నారావుపేట ఏప్రిల్ 17 (తరంగాలు)**
చెన్నారావుపేట మండలం మంగళవారం ధర్మతండ గ్రామపంచాయతీకి చెందిన బాధావత్ కిషన్- విజయ దంపతులు రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా ఆకస్మాత్తుగా వచ్చిన గాలి దుమారంతో ఇంటి పైకప్పులు ఫ్యాన్లతో సహా లేచిపోయి పక్కకు పడడంతో తప్పిన పెను ప్రమాదం మేల్కొన్న దంపతులు ఏంచేయాలో దిక్కుతోచగా పక్కింట్లో తలదాచుకున్నారు 2 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి రేకుల షెడ్డు నిర్మించుకున్నామని ఇంతలో గాలి దుమారం తో ఇల్లు కూలిపోయిందని, ప్రజా ప్రతినిధులు అధికారులు,ప్రభుత్వం ఆదుకోవాలని దంపతులు వ్యక్తం చేశారు

## కె ఎంసివైఎఫ్ & కేఎంపీఎఫ్ ఆధ్వర్యంలో కేసముద్రంలో ర్యాలీ నిర్వహణ




**కేసముద్రం, ఏప్రిల్ 17, (తరంగాలు)**
కేసముద్రం మండల కేంద్రంలో గుడ్ ఫ్రైడే పండుగను పురస్కరించుకొని కేఎంసివైఎఫ్ మరియు కేఎంపిఎఫ్ ఆధ్వర్యంలో క్రైస్తవులు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. యేసే మానవుల రక్షణ కొరకు నరావతారం ఎత్తి మనకోసం తన ప్రాణాన్ని పెట్టాడని కొనియాడారు.అదేవిధంగా ఏసుక్రీస్తు మత బోధకులు కేఎంపీఎఫ్ మండల అధ్యక్షులు మునిగె జోసెఫ్ సురేష్, మాట్లాడుతూ సర్వ మానవాళికి యేసే నిజమైన రక్షకుడని అని కొనియాడారు.నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమిచాలనే మాటను గుర్తు చేస్తూ అలా జీవించాలి అని సూచించారు.అలాగే కేఎంసివైఎఫ్ అధ్యక్షులు వెంకట్ కన్న మాట్లాడుతూ కేసముద్రం ప్రజల కోసం ప్రార్ధనలు చేసి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు అల్లం నాగేశ్వర్ రావు,రావుల మురళీ,చిలువేరు సమ్మయ్య గౌడ్,నీలం దుర్గేశ్,బిర్రు వెంకన్న,పురం రాజమని రమేష్,జాతోత్ హరీష్ నాయక్,వల్లందాస్ రవి,కొమ్ము నాగరాజు,గొడిశాల వెంకన్న,శంకర్,చాగంటి కిషన్ దైవసేవకులు మల్లెపాక తిమోతి, పిల్లి కుమార స్వామి, ఆశీర్వాదం, ప్రభుజీవన్, థామస్ రెడ్డి, రూబెన్ పాల్, మహేందర్, సుధాకర్, ఫిలిప్, పేతురు, ఇశ్రాయేలు, కశ్మీనాధ్, రవి కుమార్, జాన్ వెస్లీ, జాన్ మెహబూబ్, శ్రీధర్, పీటర్ సింగ్, లాజరస్ గౌడ్, కర్నాకర్, విల్సన్, పృథ్వీరాజ్, బనిషెట్టి వెంకటేష్ మరియు ఎం సి వై ఎఫ్ నాయకులు జన్ను మహేందర్, తిప్పర్తి శ్రీధర్, ప్రవీణ్, కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షంలో శ్రీ మంతాలు అన్నా ప్రాసానలు.

**అతి తీవ్ర లోప పోషణ చిట్కాలు,**

**ఆకలితో ఉన్న పిల్లలకు పరిక్ష నిర్వహించడం.**






**పాలేరు ఆర్సీ, 17 ఎప్రిల్ (తరంగాలు).**
కూసుమంచి మండలం నాయకన గూడెం శ్రీ మంతాలు సెక్టార్ గొరిలా పాడు తండా అంగన్వాడి కేంద్రం నందు పోషణ పక్షంలో భాగంగా లబ్ధిదారులకు శ్రీమంతాలు, అన్నప్రాసన అలాగే అతి తీవ్ర లోప పోషణ తో ఉన్న పాపకు ఆకలి పరీక్ష నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి హాజరైన తల్లులందరికీ పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి చెప్పడం జరిగింది... పిల్లలు లోప పోషణకి గురికాకుండా ఉండాలి అంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనేది ఫుడ్ ఎగ్జిబిషన్ పెట్టి వివరించి చెప్పడం జరిగింది... ఈ కార్యక్రమానికి. గోరిలా పాడుతండా ప్రభుత్వ పాఠశాల టీచర్స్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమా, గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్స్ ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

## సీనియర్ రిపోర్టర్ జిన్నా లచ్చ య్య కు సిపిఐ నేతల పరామర్శ



**మరిపెడ ఏప్రిల్ 17 తరంగాలు తరంగాలు**
మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్టు జిన్నా లచ్చయ్య ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా ఆయనను గురువారం నాడు తన ఇంటి వద్ద సిపిఐ రాష్ట్ర సమితి కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి, పరామర్శించారు. లచ్చయ్య త్వరగా కోలుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట సిపిఐ జిల్లా సమితి నాయకులు అబ్దుల్ రషీద్, సిపిఐ సోషల్ మీడియా ఇంచార్జ్ రమేష్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 17 తరంగాలు:**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్, ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతంకోసం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధిలుగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్.ఈ సందర్భంగా క్యామ మల్లేష్ మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్లో జరిగే సభకు ఆలేరు నియోజకవర్గం నుండి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని వారు పిలిపునిచ్చారు. ఈ సభకు హజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెసొల్లా గుండెల్లో రైళ్లు పరుగేత్తాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూడిద బిక్షమయ్య గౌడ్ , కల్లూరి రామచంద్ర రెడ్డి ,ఏమ్మడి రాంరెడ్డి , మాజీ జడ్పీటీసీ తోటకూర అనురాధ, మరియు మండల పార్టీ నాయకులు, గ్రామ స్థాయి నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి



**గణపురం ఏప్రిల్ 17 తరంగాలు:**
మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన రాస మల్ల మంజుల (50) ఎంజీఎంలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గత శుక్రవారం రాత్రి మంజుల క్రిమిసంహారకమందు సేవించగా అది గమనించిన కుటుంబ సభ్యులు మొదట ములుగు ఏరియా ఆసుపత్రి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ గురువారం మంజుల మృతి చెందింది. భర్త వెంకటస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు. మృతురాలికి కూతురు కుమారుడు ఉన్నారు.

## మోటకోండూర్ మండల కేంద్రం లోని కోత్త కాలనిలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 17 తరంగాలు:**



గత 3 సంవత్సరాలుగా లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న 1,2,3,4, వార్డులలో ఉన్న ఈ సమస్యను భూమండ్ల శ్రీనివాస్ ఎమ్మెల్యే బీర్ల ద్రుష్టికి తిసుకేల్లడంతో వెంటనే స్పందించి నూతన 100 కేవిఏ ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేయించడం జరిగింది. దానిని గురువారం రోజు ప్రారంభం చేయ్యడం జరిగింది. ఈ సమస్యను పరిష్కరించిన ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకి కాలని వాసులు ప్రత్యేక క్రృతజ్ఞతలు తెలిపారు మరియు జిల్లా విద్యుత్ అధికారి మండల విద్యుత్ అధికారి లైన్ మెన్ సత్తయ్య అస్టిస్టేంట్ లైన్ మెన్ రమేష్ విద్యుత్ అధికారులందరికి క్రృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోటకొండూరు పట్టణ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, బీరకాయల రాములు, బాల్ద సిద్ధులు, లోడ మల్లేష్ ,కట్కూరి రఘు ,దామర మురళి, బుగ్గ సత్తయ్య ,శివరాత్రి రాములు, మల్ల శ్రీశైలం, యంపల్ల చంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘ శేఖర్ రెడ్డి, ఆలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, బాల్ద మధు, గవ్వల సిద్ధులు, బాల్ద సిద్ధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబార్ బుగ్గ శ్రీశైలం, భువనగిరి వెంకటేష్, వంగపల్లి బాబు, బోగారం బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు పండించాలి

**-వేసవిలో ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయల తోటలలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై రైతులకు అవగాహన.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 17 తరంగాలు:**
గురువారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న బయ్యారం మండలంలోని బయ్యారం, బాలాజిపేట, ఇర్సులాపురం, కమలాపురం తదితర గ్రామాలలోని ఆయిల్ పామ్ తోటలను, మామిడి తోటలను, కూరగాయల పంటలను సందర్శించి రైతులకు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు, కూరగాయల సాగు, పూల సాగు తదితర వాటిని సాగుచేసి నికర ఆదాయం పొందాలని, వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను తెలిపారు.

**ఆయిల్ పామ్ తోటలలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు:**

1. ఒకటి నుండి మూడు సంవత్సరముల వయస్సు గల ఆయిల్ పామ్ తోటలలో, మొక్కకు మూడు అడుగుల దూరంలో జనుమును పచ్చి రొట్ట ఎరువు పంటగా నాటుకోవాలి. జనుము పూత కు వచ్చిన వెను వెంటనే చిన్న చిన్న ముక్కలుగా కోసి పాదులో చుట్టూ వేయాలన్నారు.
2. ప్రతి ఆయిల్ పామ్ మొక్కకు ఇరువైపులా ఒక్కో మైక్రోజెట్ (30 లీటర్లు లేదా 40 లీటర్లు డిశ్చార్జ్ అయ్యేవి) అమర్చుకోవాలన్నా.
3. వేసవిలో చిన్న మొక్కలకు రోజుకు 150-165 లీటర్ల నీటిని అందించాలి. చెట్టుకు ఇరుపక్కల ఒక్కో జెట్ కు గంటకు 40 లీటర్ల నీటి సరఫరా సామర్థ్యం ఉన్నట్లయితే, రోజుకు 2 గంటలు నీరు అందివ్వాలి. ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో వేసవి కాలంలో ప్రతి చెట్టుకు రోజుకు 250 నుంచి 330 లీటర్ల నీటిని అందించాలన్నారు.
4. మూడేళ్ళ లోపు వయసున్న ఆయిల్ పామ్ మొక్కల్లోని పూగుత్తులను ప్రతి నెల అబ్లేషన్



సాధనంతో (రెండు సార్లు) తొలగించాలన్నారు.
5. అవసరం మేరకు మాత్రమే (అన్ని చెట్లు కాకుండా) ఎండిన, విరిగిన లేదా చీడపీడలు ఆశించిన ఆకులను మాత్రమే తొలగించాలి. చెలుపు లేదా వృధాగా పచ్చి ఆకులను నరక రాదన్నారు.
6. ఆయిల్ పామ్ తోటలలో అంతర పంటలు వేసినట్లయితే, ఆయిల్ పామ్ తో పాటు అంతర పంటలకు కూడా సిఫారసు మేరకు నీరు తప్పనిసరిగా అందేలా చూసుకోవాలన్నారు.
7. ఆయిల్ పామ్ రైతులు, రైతు డైరీలలో సిఫారసు చేసిన పద్ధతిలో పోషకాలను తప్పనిసరిగా అందించి అట్టి వివరాలను రైతు డైరీలలో నమోదు చేయాలన్నారు.
8. ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో గెలలు కోసిన తరువాత, నరికి ముక్కలు చేసిన ఆయిల్ పామ్ ఆకులను, మగ పూల గుత్తులను, మొక్కజొన్న చొప్పను మరియు ఖాళీ ఆయిల్ పామ్ గెలలను, పాదుల్లో మల్చింగ్ గా పరచాలన్నారు.
9. ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో పక్వానికి వచ్చిన ప్రతి గెలను, అల్యూమినియం కడ్డీని లేదా కత్తిని ఉపయోగించి కోయాలన్నారు.
10. ఎదిగిన ఆయిల్ పామ్ తోటలకు, నెలకు ఎకరాకు 5 కేజీల యూరియా, 3 కేజీల డిఎపి, 5 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్, 2.5 కేజీల మెగ్నీషియం సల్ఫేట్ ను, 1 కేజి బొరాక్స్ ను విడి విడి గా, నీటిలో కరిగించి ఫెర్టిగేషన్ ద్వారా మొక్కలకు అందించాలి. ఇలా చేయడం వలన సమయం మరియు ఎరువులపై ఖర్చు కూడా ఆదా చేయవచ్చన్నారు.

**పండ్ల తోటలు మరియు కూరగాయల తోటలలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు:**

మామిడి, జామ, నిమ్మ, సపోటా, సీతాఫల్, పనస, నేరేడు, అవకాడో మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇచ్చుట, లేత తోటల చుట్టూ జీలుగ, జనుము, అవిసె విత్తుకునుట, కాయలకు ఫ్రూట్ బ్యాగింగ్ చేయుట, క్లే నీరును పిచికారి చేయుట. అంతర పంటల సాగు. వర్మి కంపోస్ట్ వాడకం. లేత చెట్లను విడివిడిగా షేడ్ నెట్ తో కప్పాలన్నారు.

డ్రాగన్ ఫ్రూట్ మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇచ్చుట. క్లే నీరును పిచికారి చేయుట. చెట్లను విడివిడిగా షేడ్ నెట్ తో కప్పాలన్నారు.

అరటి మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇవ్వాలని, లేత తోటల చుట్టూ జీలుగ, జనుము, అవిసె విత్తుకునుట, కాయలకు ఫ్రూట్ బ్యాగింగ్ చేయుట, క్లే నీరును పిచికారి చేయాలన్నారు.

బొప్పాయి మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇవ్వాలని, లేత తోటల చుట్టూ జీలుగ, జనుము, అవిసె విత్తుకునుట, కాయలకు ఫ్రూట్ బ్యాగింగ్ చేయుట, క్లే నీరును పిచికారి చేయాలని. కూరగాయలు, పుచ్చ మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇవ్వాలని, షెడ్ నెట్ లో సాగు చేయాలని, మల్బరీ మల్చింగ్ బిందు సేద్యం ద్వారా నీరు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో జినుగు మరియన్న, జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ అధికారితో పాటు రైతులు వనవాసం అప్పా రెడ్డి, వనవాసం లక్ష్మా రెడ్డి, అంగోతు శ్రీకాంత్ మరియు ఆయిల్ ఫెడ్ మానిటరింగ్ అధికారి బి. కరుణాకర్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు జి. చంద్రప్రకాశ్, బి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై గోదాంలో అవకతవకలు






**కేసముద్రం,ఏప్రిల్ 17, (తరంగాలు)**
కేసముద్రం మండలంలోని సివిల్ సప్లై గోదాములలో కొందరు ఉద్యోగలు అవకతవకలకు పాల్పడుతున్నారని కేసముద్రం సహకార బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగి సీఈఓ వెంకటచలం ఆరోపించారు. గురువారం కేసముద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ వానాకాలం సీజన్లో ఇనుగుర్తి ధాన్యం కొనుగోలు కేంద్ర మిగిలిన గన్ని బ్యాగుల విషయం సివిల్ సప్లై ఉద్యోగులు అవకతవకలకు పాడుపడుతున్నారని అన్నారు. గన్ని బ్యాగుల 83 కట్టల లో ఉన్న 4,150 ఖాళీగా అన్ని బ్యాగులను కేసముద్రంలోని సివిల్ సప్లై గోదాంలో సంబంధిత అధికారులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. అట్టి 83 కట్టలకు గాను రూపాయలు 40 చొప్పున 3420 దిగుమతి చార్జీలు కూడా చెల్లించామని అన్నారు కేంద్రం ఇన్చార్జి అయిన సురేందర్ ను 83 కట్టల కాళీ బ్యాగులు దిగుమతి అయినట్లు రాసి ఇవ్వాలని రసీదు అధికారులను అడగగా రేపు ఇస్తాం మాకు ఇస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయంగా తాను కూడా సివిల్ సప్లై గోదాముకు వెళ్లి అడగగా 42 కట్టలు దిగుమతి అయినట్లు రాసి ఇవ్వడం జరిగిందని, తక్కువ గన్ని బ్యాగుల కట్టలు రాసి ఇవ్వడమేంటి అని అడగగా 52 కట్టలు దిగుమతి మాత్రమే దిగుమతి అయ్యాయని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి వెళ్లిపోయినట్లు తెలిపారు. ఇట్టి విషయంపై అనేకమార్లు అడిగినా కూడా పెడచెవిన పెడుతూ అధికారులు బాధ్యతారహిత్యంగా ఒక విశ్రాంత ఉద్యోగి పైనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటే ఇక సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అని ఆవేదన వ్యక్తం చేశారు.సివిల్ సప్లై గోదాంలో జరుగుతున్న అవకతకులపై విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పై అధికారులను ఈ సందర్భంగా వారు కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా ప్రపంచ హీమో ఫీలియ దినోత్సవం

**గాయాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష**

**గణపురం ఏప్రిల్ 17 తరంగాలు:**
ప్రతి ఒక్కరూ గాయాల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష అన్నారు. గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రపంచ హీమో ఫీలియ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది రక్తం లో ఉండే ఫ్యాక్టర్ 8 ,9 లోపం కారణంగా వస్తుందని.ఆనువంశికంగా కూడా వస్తుందని అన్నారు. ఈ లక్షణాలు..జాయింట్ లో రక్త




స్రావం, కండరాల నొప్పులు, వాపు ఉంటుందని క్రమం తప్పకుండా పరీక్షలు చేసుకోవడంతో పాటు చిన్న దెబ్బల కు, గాయాలు నిర్లక్ష్యం చేయకుండా చికిత్స తీసుకుంటూ ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి హెల్త్ అసిస్టెంట్ వేణు ఏ ఎన్.ఎం లు వినోద, ఆశా వర్కర్లు గీతా, సుమలత సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలపై రివ్యూ సమావేశం






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 17 తరంగాలు:**
తెలంగాణ రాష్ట్ర డీజీపి రాష్ట్రం లోని అన్ని పోలీస్ కమిషనరేట్ ల పోలీస్ అధికారులతో, జిల్లా ఎస్పీ లతో నేరాల పై రివ్యూ సమావేశ నిర్వహించి పలు సూచనలు ఇచ్చిన సందర్భంగా ఈ రోజు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజాలలో పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా చేపట్టాల్సిన విధులు, నేరాల నియంత్రణ , శిక్షల శాతం పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే వర్ష కాలం ను దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్ జిల్లా లోకి రావడం గాని, జిల్లా నుండి రవాణా కానీ జరగకుండా పూర్తిగా నియంత్రించాలని , అందుకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని, అవసరం ఐతే పిడి యాక్ట్ క్రింద కేసులు నమోదు చెయ్యాలని ఆదేశించారు. ఆరుగాలం శ్రమించి పంటలను పండించే రైతన్న నకిలీ సీడ్స్ తో మోసపోకుండా చూడాలని, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేసి నిఘా తో పాటు తనిఖీలు నిర్వహించాలని మరియు నకిలీ సీడ్స్ పై ప్రజలను చైతన్యం చెయ్యాలని అన్నారు. ప్రజలకు పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా పోలీస్ విధులు ఉండాలనీ, వచ్చిన పిర్యాదు పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని, ఆయా కేసులలో



నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెరిగేలా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని , ట్రయాల్స్ సమయంలో ఉన్నతాధికారులు మానిటర్ చెయ్యాలని, అలాగే టెక్నాలజీ వినియోగం ను, పోలీస్ మాన్ పవర్ ఉపయోగించుకోవాలని అన్నారు. రైటర్స్ , సీసీటీఎన్ఎస్ , రిసెప్షన్, సి డి ఓ ఎస్ కు వర్టికల్ వారిగా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఆర్గనైజ్డ్ క్రైమ్, ప్రాపర్టీ నేరాలు జరుగకుండ ముందస్తు సమాచారం తోనే నియంత్రించాలని, రాత్రి గస్తీ ను మరింత పెంచాలని అవసరమైతే పట్టణాలలో గస్తీ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రాంతాల్లో తగిన మార్పులు చేర్పులు చేపట్టాలని, ప్రతీ ఫ్యాటల్ రోడ్డు ప్రమాదం ను ఎస్ హెచ్ ఓ స్వయంగా సమీక్షించాలని అన్నారు, రోజూ ఎక్కువ మొత్తం లో తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు నమోదు చెయ్యాలని అన్నారు. జాతీయ రహదారి జంక్షన్స్ దగ్గర, జిల్లా లోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీ వార్డు లలో సీసీ కెమెరాలు ఉండేలా చూడాలని, ఏర్పాటు చేసిన చోట పని చెయ్యని కెమెరాలను పునరుద్ధరించడం లేదు మార్పు చెయ్యడం చెయ్యాలని అన్నారు. అన్ని కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానించి పర్యవేక్షించాలని అన్నారు. అధికారులు తమ పరిధిలో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి అని, నిత్యం ఫీల్డ్ లో ఉండాలనీ, హత్య కేసులో నిందితులుగా ఉన్న వారి పై రౌడీ షీట్స్ ఓపెన్ చెయ్యాలని అన్నారు. సోషల్ మీడియా లో ఎల్లపుడూ నిఘా ఉంచాలని, గ్రామ లలో వాట్సాప్ గ్రూపులల్ సైతం నిఘా ఉంచాలని అన్నారు. మహిళ ల పై జరిగే నేరాలు, వేధింపుల పై అలసత్వం వద్దని, అట్టి ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలని సూచించారు. బెట్టింగ్ వ్యసనం వైపు యువత వెళ్లవద్దని, బెట్టింగ్ లు అడిన, ఆడించిన అట్టి వారి పై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల వినియోగం జిల్లాలో కనిపించనప్పటికీ వాటి సరఫరా ,వినియోగం పై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికీ ప్రోత్సాహకాలు అందించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, తొర్రుర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, డీసీ ఆర్ పి డిఎస్పీ గంద్రతి మోహన్, సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్.బి, డిసిఆర్బి, ఐటీ సెల్ ఇన్స్పెక్టరలు, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల సీఐలు, ఎస్సై, ట్రైనీ ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతులకు చుట్టం - భూ సమస్యలకు చెక్







అంటున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆలేరు ఆర్సీ/ఏప్రిల్ 17 తరంగాలు:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు అసెంబ్లీ శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి,ఆర్డీవో కృష్ణా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆ తర్వాత భూ భారతి పోర్టల్ కి సంబంధించిన పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భూ భారతి చట్టం రైతుల చుట్టం భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ ని చెప్పారు.భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ ,భూధాన్, అసైన్డ్, దేవాదాయ, భూములను ఎవరైనా పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలా సిసిఎల్ఎ కి అధికారాలు ఉంటాయన్నారు. కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ తెచ్చామని, ఎవరి భూమి అయిన వేరే వాళ్ళకు తప్పుగా నమోదైతే ఎమ్మార్వో, ఆర్డీవో, జేసీ, కలెక్టర్, కు అప్పీలు చేసుకొని పరిష్కరించుకోవచ్చాన్నారు. ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోని అందుతాయన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు ప్రజలకు అన్ని సేవలు అందించేలా ఉపయోగపడుతుందన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు







**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 17 తరంగాలు:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్లో ఎస్ ఆర్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ అధినేత పుప్పాల తేజ శ్రీకాంత్ పుత్రికలు చిరంజీవులు ద్వితా శ్రీ నిషికా శ్రీ మొదటి జన్మదిన వేడుకలకు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో గురువారం రోజున మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో భువనగిరి తాజామాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి , తాజామాజీ జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ, ఆలేరు నియోజకవర్గ వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమితులైన నల్లు సుధాకర్ రెడ్డి

**నల్లు సుధాకర్ రెడ్డి కి శుభాకాంక్షలు...... మా అసోసియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు... బొడ్డుపల్లి ఉపేంద్ర.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 17 తరంగాలు:**
వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతను నూతన ఆవిష్కరణలను రైతులకు అందజేయడానికి ఆత్మ కమిటీ ద్వారా కృషి చేయాలని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డిని ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యజమాన్య సంస్థ) మరిపెడ డివిజన్ కమిటీకి చైర్మన్ గా నియమించినట్లు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ కురవిలో జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ప్రకటించిన విషయం తెలుసుకున్న మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం ఈ సందర్భంగా మాట్లాడుతూ మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గా నల్లు సుధాకర్ రెడ్డి ని నియమించడం శుభ పరిణామని రైతు బిడ్డగా ప్రజా ఉద్యమాల నాయకుడిగా నిరంతరం ప్రజల తరపున కొట్లాడే వ్యక్తిగా జిల్లా ప్రజలకు సుపరిచితుడైన నల్లు సుధాకర్ రెడ్డి రైతుల సమస్యల పట్ల రైతు సంఘాలు రైతులతో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటిని పరిష్కారం కృషి చేయగల సమర్థుడని అన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 17 తరంగాలు:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐల్లయ్య.అనంతరం పల్లెపహడ్,కోరటికల్ గ్రామాలతోపాటుగా మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలోను కమ్యూనిటీ హాల్స్ సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య డీసీసీబీ బ్యాంకుని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెసు పార్టీ వివిధ శ్రేణుల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తాం

**విద్యుత్ డి ఈ విజయ్ కుమార్.**
**ధర్మన్న కాలనీ, కొండపల్లి గోపాల్ రావు నగర్ కాలనీలలో 63 కెవి నుండి 160 కేవీలకు పెంచే సామర్థ్య గల ట్రాన్సఫార్మర్లు ఏర్పాటు.**
**ప్రారంభించిన డి ఈ విజయ్ కుమార్**
**సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 17 తరంగరాలు:**
మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులోని ధర్మన్న కాలనీ 22వ వార్డులోని కొండపల్లి గోపాల్ రావు నగర్ కాలనీలలో గతంలో లో విద్యుత్ తో ఇబ్బంది పడుతున్న సందర్భంలో పలు దఫాలుగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించగా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఎట్టకేలకు నేడు 63 కెవి నుండి 160 కె.వి కెపాసిటీ పెంచి నాణ్యమైన విద్యుత్ కాలనీలకు ఇవ్వడానికి ఈరోజు విద్యుత్ డి ఈ విజయ్ కుమార్ నూతన ట్రాన్స్ ఫార్మర్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా డి ఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే 200 యూనిట్ల ఫ్రీ ఉచిత విద్యుత్ ప్రజలందరూ పొందాలని కోరారు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు ప్రతి ఒక్కరూ విద్యుత్తో చెలగాటం ఆడకుండా సరైన పెద్దదిలో విద్యుత్ను ఉపయోగించుకోవాలని కోరారు విద్యుత్ ప్రమాద బారిన ప్రజలు పడకుండా పలు సూచనలు సలహాలు ఇవ్వడం ఈ కార్యక్రమం సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో ఏఈ నవ్య హరీష్ సిబ్బంది దశరథం శ్రీనివాస్ కిషన్ సతీష్ కుమార్ అరుణ్ పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి మంద శంకర్ తండా శ్రీనాథ్ రాకేష్ వరిపల్లి వెంకన్న ఎండి మహమ్మద్ డి రమేష్ సాయిలు కాలనీ మహిళలు పాల్గొన్నారు సందర్భంగా విద్యుత్ అధికారులను సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో నవ్య ని మిగతా విద్యుత్ అధికారులను సన్మానించడం జరిగింది.

# బీజేపీ రాజకీయ వేదింపులకు నిరసనగా ధర్నా...

**ఈడి కార్యాలయం ముందు టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న......**
**మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళినాయక్.**



**మహబూబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 17 తరంగాలు:**
ధర్నా లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ ,తుమ్మల నాగేశ్వరరావు, టిపిసిసి అధ్యక్షులు.ఎమ్మెల్సీ మహేష్ కుమార్,తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, ఏఐసిసి సభ్యులు వంశీ,సంపత్ కుమార్ మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఎంపీ అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా" మురళి నాయక్ మాట్లాడుతు... రాహుల్ గాంధీ 10 ఏళ్లుగా ఒంటరిగా పోరాటం చేస్తూ దేశాన్ని ఐక్యం చేయాలని కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు పాదయాత్రలో భాగంగా పేద ప్రజలతో మమేకం అయ్యారు.దేశంలో సామాజిక న్యాయం జరగాలి అంటే కులగణన చేయాల్సిందే అని భారత దేశం మొత్తం జనగణన చేయాల్సిందే అని పట్టుపట్టారు.మోడీ దేశాన్ని విభజించు పాలించు అనే నినాదంతో మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తున్నారు బిజెపి పార్టీ దేశంలో ఎన్నికల వచ్చిన ప్రతిసారి మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తారు గుజరాత్ లో ఏఐసిసి సమావేశంతో మోడీ గుండెకి చిల్లు పడింది ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర రాహుల్ గాంధీ కుటుంబంది.రాజకీయ కక్ష చర్యల్లో భాగంగా రాహుల్ గాంధీ సోనియా గాంధీ పై కేసు నమోదు చేశారు ఎన్ని కేసులు పెట్టినా ఎట్టి పరిస్థితుల్లో భయపడేది లేదనీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.

# చలో మహబూబాబాద్ ర్యాలీ



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 17 తరంగాలు:**
ఈ నెల 21 వ తేదీన జరగబోయే చలో మహబూబాబాద్ ర్యాలీ అనుమతి కొరకు వక్ఫ్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్దానిక డి.ఎస్.పి మరియు టౌన్ సీఐ కి వినతి పత్రాన్ని అందించడం జరిగింది.

# బయ్యారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఫ్యాన్ ల పంపిణీ

**-బహుజన మేధావి......డాక్టర్ వివేక్ సహకారంతో 25 సీలింగ్ ఫ్యాన్ లు విద్యార్థులకు అందజేయడం జరిగింది.**
**-జాలి గుణంతో గాలిని అందించిన డాక్టర్ వివేక్ సేవలు అమోఘం... జిల్లా బాలికల విద్యాభివృద్ధి అధికారి..... విజయకుమారి.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 17 తరంగాలు:**
బయ్యారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం ( డి ఎస్ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో మానవతావాది డాక్టర్ వివేక్ సహకారంతో విద్యార్థులకు 25 సీలింగ్ ఫ్యాన్ లు అందించడం జరిగింది.గురువారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమం కెలోత్ సాయి కుమార్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా జి సి డి ఓ విజయకుమారి,అడ్వకేట్ హరి నాయక్ లు హాజరై ప్రసంగించారు.అనంతరం వారు మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుండి విద్యార్థులు ఫ్యాన్ లేక గాలి లేక ఉక్కపోతతో చదువుకుంటున్నారనీ,గొప్ప మానవత దృక్పథంతో,జాలి గుణంతో గాలిని విద్యార్థులకు అందించిన డాక్టర్ వివేక్ కి,మరియు డి ఎస్ ఎఫ్ ఐ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.విద్యార్థులు ఎప్పటికీ వివేక్ కి మరియు డి ఎస్ ఎఫ్ ఐ నాయకులకు రుణపడి ఉంటారని తెలిపారు.గత నెల క్రితం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణీ చేస్తున్న క్రమంలో డాక్టర్ వివేక్ విద్యార్థుల బాధను చూసి చలించిపోయి అప్పటికప్పుడు ఫ్యాన్స్ ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని,ఈలాంటి సేవ గుణం కలిగిన వ్యక్తికి విద్యార్థులు,టీచర్ స్టాఫ్ అందరు కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు శాంతి కుమార్,సూర్య ప్రకాష్,శ్రీకాంత్ లు మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా డి ఎస్ ఎఫ్ ఐ ఎప్పటికీ అండగా ఉంటుందని,మేము సమస్య ఉన్నది అని అడగగానే స్పందించిన జనహృదయ నేత డాక్టర్ వివేక్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.. భవిష్యత్తులో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని,విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి,నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వం పై పోరాటం చేస్తామని తెలిపారు.ఏ ప్రభుత్వం వచ్చిన విద్యారంగ సమస్యలు పట్టించుకోకుండా గాలికి వదిలేస్తున్నాయని,గాలి లేని ఈ విద్యాలయంలో జాలితో ఫ్యాన్స్ ఇప్పించిన డాక్టర్ వివేక్ గారికి మరోసారి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ మేడం నీలిమ , డి ఎస్ ఎఫ్ ఐ బయ్యారం మండల నాయకులు దీపక్,పెద్దగూడూరు మండల ఇన్చార్జి దేవేందర్,బాలాజీ, డోర్నకల్ మండల నాయకులు రమేష్,జిల్లా నాయకులు రాము, చంటి, తరుణ్,అజయ్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్ హెచ్ పి ఎస్ చలో బాలనగర్

**బోడ రమేష్ నాయక్....**
**ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు.**
**తేజవత్ వాసు నాయక్...**
**ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**



**మహబూబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 17 తరంగాలు:**
మహబూబాబాద్ ఎమ్మార్వో సెంటర్ వద్ద జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19న హైదరాబాద్ లోని బాలనగర్ లో లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వడితియా దాస్ రామ్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి మండల, జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యులు అందరూ విధిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాబోయే కాలంలో భవిష్యత్తు ప్రణాళికలు, బోర్ బోలి ను కేంద్ర ప్రభుత్వం గుర్తించి రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలి. కేంద్ర ప్రభుత్వం ఎస్టీల రిజర్వేషన్లను పెంచి విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో రిజర్వేషన్లను అమలు చేసి రాజ్యాంగం లోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి. గెలిచిన లంబాడి సామాజిక వర్గ ఎమ్మెల్యేలలో ఒకరికి క్యాబినెట్ మంత్రి పదవి ఇవ్వాలి. ప్రతి జిల్లా కేంద్రంలో ఐటీడీఏ లను ఏర్పాటు చేయడం. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎకరం స్థలం కేటాయించి లంబాడి కమ్యూనిటీ హాల్ ను నిర్మించడం. ఏజెన్సీ ప్రాంతాలలో 100% ఏజెన్సీ చట్టాలను అమలు చేయడం. ఎస్ టి అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీ గా అమలు చేయడం. తండాలు గూడాలు గ్రామపంచాయతీలను రెవిన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం. గిరిజనుల భూములకు పట్టాలు ఇవ్వడం. గిరిజనుల భూములు కబ్జాలకు గురి కాకుండా చేయడం మొదలైనటువంటి గిరిజనుల హక్కులను సాధించడం కోసం, భవిష్యత్ ప్రణాళికల కోసం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశానికి ఎల్ హెచ్ పి ఎస్ మండల, జిల్లా కమిటీ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరు అని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, జిల్లా నాయకులు భూక్య లాల్ సింగ్ నాయక్, చక్రవర్తి నాయక్,, మానుకోట టౌన్ అధ్యక్షులు ధారావత్ హతిరం నాయక్, నరేష్ నాయక్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచడం మన సామాజిక భాధ్యత

**హరిత మిత్ర అవార్డు గ్రహీత, ప్రకృతి ప్రేమికుడు.... ధైద వెంకన్న.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 17**
మహబూబాబాద్ పట్టణంలోని 23వ వార్డులో నివాసముంటున్న కొమిరె ఉప్పలయ్య, సుభద్ర దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వివాహ వ్యవస్థ కుటుంబ జీవితం సామాజిక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భగత్ సింగ్ స్టడీ సర్కిల్ అధ్యక్షులు కళ్లెం వీరారెడ్డి అధ్యక్షత వహించగా సంఘమిత్ర ప్రధాన కార్యదర్శి జలగం వీరస్వామి ప్రజా హృదయం వ్యవస్థాపకులు శ్రీ దైదా వెంకన్న హాజరై ప్రసంగించారు. కుటుంబ విలువలు పతనమవుతున్న వేళ మూడు దశాబ్దాల వైవాహిక జీవితంలో ఎక్కువ సమయం సామాజిక సేవ అందిస్తున్న శ్రీ కొమిరె ఉప్పలయ్య సుభద్ర దంపతులు భావితరాలకు ఆదర్శమని , సంఘమిత్ర ప్రధాన కార్యదర్శి జలగం వీరస్వామి మాట్లాడుతూ తరతరాలుగా భారతదేశం కుటుంబ వ్యవస్థను ప్రపంచానికి ఆదర్శంగా కొనసాగిస్తున్నదని భగత్ సింగ్ దేశభక్తి , ఆయన ఆలోచనలు ఆశయాలు స్ఫూర్తితో కొనసాగుతున్న భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ఇటువంటి సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు .ఈ కార్యక్రమంలో ప్రజా హృదయం స్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత ధైద వెంకన్న మాట్లాడుతూ "ఉప్పలయ్య మరియు సుభద్ర దంపతులకు మొక్కను కానుకగా అందజేస్తూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకొరకు ఇటువంటి వేడుకల సందర్భంగా మొక్క ఇవ్వడం ఒక మంచి మరియు అర్థవంతమైన ఆలోచన అనీ మొక్క ఇవ్వడం ద్వారా దంపతులకు ఒక కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు ఒక శుభప్రదమైన ప్రారంభం లభిస్తుందనీ, ఇది కేవలం ఒక కానుక మాత్రమే కాదు, ఇది కొత్త జీవితం యొక్క పెరుగుదల మరియు అభివృద్ధికి ఒక గుర్తు అని ,మొక్కలు పెరుగుదల మరియు అభివృద్ధిని సూచిస్తాయి. వివాహ వార్షికోత్సవ కానుకగా మొక్క ఇవ్వడం ద్వారా దంపతులకు ప్రేమ మరియు బలమైన అనుబంధాన్ని ఏర్పరుచుకొంటారనీ మొక్కలు సుదీర్ఘమైన సంబంధాలను సూచిస్తాయి. దంపతులు వారి సంబంధం సుదీర్ఘంగా మరియు సుఖంగా ఉండాలని మొక్కలు సూచిస్తాయి. మొక్కలు ప్రకృతితో అనుసంధానించడానికి ఒక మార్గంగా దంపతులు ప్రకృతితో అనుసంధానించడానికి మరియు దానిని గౌరవించడానికి మొక్కలు సూచికగా ఉంటాయని అన్నింటికీ మించి పర్యావరణాన్ని కాపాడే మొక్కలు పెంచడం, వాటిని కానుకగా ఇవ్వటం అందరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ప్రధాన కార్యదర్శి తండా సదానందం, గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్ గౌరవ సలహాదారులు ఎరుపుల వీరస్వామి, సంఘమిత్ర సభ్యులు దోసపాటి మల్లయ్య, కుక్కల ఉప్పలయ్య, చాగంటి ప్రభాకర్,బండ ఆశయ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి..

### ఉద్యోగులు ఇకపై ఆఫీసుకు రావాల్సిందే..!



వాల్‌మార్ట్‌కు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. వర్క్ ఫ్రమ్ హోమ్ కు స్వస్తి పలకాలని నిర్ణయించింది. ఇకపై ఉద్యోగులంతా తప్పనిసరిగా ఆఫీస్‌కు రావాలని ఆదేశించింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ మనీ కంట్రోల్ నివేదించింది.కరోనా మహమ్మారి కారణంగా 2019లో దాదాపు అన్ని సంస్థలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాన్ని కల్పించిన విషయం తెలిసిందే. ఇటీవలే మహమ్మారి తగ్గిపోవడంతో పలు సంస్థలు హైబ్రిడ్ పద్ధతిలో ఉద్యోగులను ఆఫీసులకు రప్పిస్తున్నాయి. ఇప్పుడు పూర్తిగా డబ్ల్యూఎఫ్‌హెచ్‌కు ముగింపు పలుకుతున్నాయి. ఈ క్రమంలో ఫ్లిప్‌కార్ట్ సైతం వర్క్‌ఫ్రమ్ హోమ్ పాలసీకి ముగింపు పలకాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మొదట సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను ఆఫీసుకు రవాల్సిందిగా ఆదేశించింది. ఇప్పుడు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ కార్యాలయాలకు రావాల్సిందేనని స్పష్టం చేసింది. వారంలో ఐదు రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు వచ్చి పని చేయాలని తెలిపింది

## తగ్గేదే లే అంటున్న బంగారం..! మళ్లీ ఎంత పెరిగిందో తెలుసా..?

బంగారం ధర తగ్గేదెలేదని అంటున్నది. రోజుకు ధర పెరిగిపోతున్నది. ఈ క్రమంలో గతంలో ఎన్నడూలేని విధంగా సరికొత్త రికార్డులను సృష్టిస్తున్నది. పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. బంగారం అంటేనే బాబోయ్ అనే పరిస్థితి ఎదురవుతున్నది. తాజాగా ఢిల్లీలో గురువారం మరోసారి పెరిగి ఆల్‌టైమ్ హైకి చేరుకుంది. ప్రపంచ మార్కెట్‌లో డిమాండ్ నేపథ్యంలో ఢిల్లీలో రూ.70 పెరిగి తులం ధర రూ.98,170కి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. 99.5 ప్యూరిటీ గోల్డ్ ధర సైతం రూ.70 పెరిగి.. తులానికి రూ.97,720కి ఎగిసింది.డాలర్ బలహీనపడడం, పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, ట్రంప్ సుంకాల నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వృద్ధిపై ఆందోళన పెరుగుతుండడంతో బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయని అబాన్స్ ఫైనాన్షియల్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగుతున్నందున ధరలు పెరుగుతూనే ఉన్నాయన్నారు. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం కారణంగా సరఫరా గొలుసుకు



అంతరాయం కలిగిస్తుందని.. ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యం భయాలు పెరుగుతున్నాయన్నారు. ఆర్థిక యుద్ధం కారణంగా మార్కెట్లు ఇబ్బందులుపడుతుండగా.. బంగారానికి డిమాండ్ కొనసాగుతుందని చెప్పారు. బంగారం ఈటీఎఫ్‌లలో పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతుండగా.. కేంద్ర బ్యాంకులు సైతం బంగారం కొంటున్నాయని మెహతా తెలిపారు. మరో వైపు వెండి ధర పతనమైంది. రూ.1,400 తగ్గి.. కిలోకు రూ.98వేలకు చేరుకుంది. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రికార్డు స్థాయిలో కొనసాగుతున్నది. ఔన్స్‌కు 3,357.81 డాలర్లు పలుకుతున్నది. ఆసియా మార్కెట్‌లో స్పాట్ సిల్వర్ 1.37 శాతం తగ్గి ఔన్స్‌కు 32.32 డాలర్లకు చేరింది. ఇదిలా ఉండగా.. అమెరికా ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ అమెరికా వాణిజ్య విధానం కారణంగా ఆర్థిక వ్యవస్థపై భారీగా ప్రభావం హెచ్చరించారు. ట్రంప్ యంత్రాంగం సుంకాలు ఊహించిన దాటికంటే ఎక్కువగా ఉన్నాయని.. వీటిపై ఎలా ఆలోచించాలో సైతం అర్థం కావడం లేదన్నారు. ఈ టారిఫ్ విధానాలో తీవ్ర పరిణామాలుంటాయని వార్నింగ్ ఇచ్చారు. సుంకాల పెంపుతో ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విధానపరమైన మార్పులు ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్‌ని ముంచేశాయని మండిపడ్డారు. టారిఫ్‌ల కారణంగా నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన నష్టాన్ని కలిగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు.. సెన్సెక్స్ 1,500 పాయింట్లు జంప్..!

దేశీయ స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు కొనసాగింది. అన్ని రంగాల్లో కొనుగోళ్లు కనిపించడంతో లాభపడ్డాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 78వేల మార్క్ ఎగువన ముగియగా.. నిఫ్టీ 24వేల పాయింట్లకు చేరువైంది. ఉదయం నష్టాల్లో మార్కెట్లు మొదలైనా.. ఆ తర్వాత కోలుకున్నాయి. బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లతో ర్యాలీ కొనసాగింది. క్రితం సెషన్ (77,044.29)తో పోలిస్తే సెన్సెక్స్ 76,968.02 పాయింట్ల నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో ఈ క్రమంలో సెన్సెక్స్ 76,665.77 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లోకి దూసుకెళ్లాయి. చివరి వరకు అదే



ఊపును కొనసాగించాయి.ఈ క్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడేలో 78,616.77 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 1,508.91 పాయింట్లు పెరిగి.. 78,553.20 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 414.45 పాయింట్లు పెరిగి.. 23,851.65 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,340 షేర్లు లాభపడగా.. 1,468 షేర్లు పతనమయ్యాయి. టెలికాం, పీఎస్‌యూ, బ్యాంక్, ఆయిల్, గ్యాస్, ఫార్మా, ఆటో, ఎనర్జీ, ప్రైవేట్ బ్యాంక్ ఒకటి నుంచి రెండుశాతం వరకు పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5 శాతం వృద్ధిని నమోదు చేశాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎటర్నల్ లాభాలను ఆర్జించాయి. విప్రో, హీరో మోటోకార్ప్, టెక్ మహీంద్రా, కోల్ ఇండియా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నష్టపోయాయి.

# స్పోర్ట్స్

## సన్‌రైజర్స్‌కు షాకిచ్చిన ముంబై.. పాండ్యా సేన ఖాతాలో మూడో విజయం

ఐపీఎల్ 18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ నిలకడలేమితో భారీ మూల్యం చెల్లించుకుంది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే గెలవక తప్పని మ్యాచ్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌లో విఫలమై ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిపోయింది. వాంఖడేలోని స్లో పిచ్ మీద ముంబై బౌలర్ల ధాటికి స్టార్ ఆటగాళ్లు చేతులెత్తేయగా ఓపెనర్ అభిషేక్ శర్మ(40), హెన్రిచ్ క్లాసెన్(37)లు అద్భుతంగా ఆడారు. 163 పరుగుల ఛేదనలో విల్ జాక్స్(36), హార్దిక్ పాండ్యా(21) ధనాధన్ ఆడారు. కమిన్స్(3-26) కీలక సమయాల్లో వికెట్లు తీసినా లాభం లేకపోయింది. 18 పరుగులతో అజేయంగా నిలిచిన తిలక్ వర్మ జట్టుకు 4 వికెట్ల విజయాన్ని అందించాడు.సొంతమైదానంలో ముంబై ఇండియన్స్ గర్జించింది. ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించిన ఆత్మవిశ్వాసంతో.. సన్‌రైజర్స్‌ను చిత్తు చేసింది. మొదట హైదరాబాద్‌ను 162కే కట్టడి చేసిన ముంబై స్వల్ప లక్ష్యాన్ని ఛేదించింది. షమీ, కమిన్స్.. తొలి రెండు ఓవర్లలో 7 రన్స్ ఇచ్చారు. అయితే.. షమీ వేసిన మూడో ఓవర్లో రెండు సిక్సర్లతో విరుచుకుపడిన రోహిత్ శర్మ(26)ను కమిన్స్ ఔట్ చేశాడు. దాంతో, 32 వద్ద ముంబై తొలి వికెట్ పడింది. ఆ తర్వాత



రియాన్ రికెల్టన్(31), విల్ జాక్స్(36)లు సాధికారికంగా ఆడి రెండో వికెట్‌కు 37 పరుగులు జోడించారు. 21 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద జీషన్ అన్సారీ బౌలింగ్‌లో ఔటైన రియాన్ నో బాల్‌తో బతికిపోయాడు. అయితే.. హర్షల్ పటేల్ బౌలింగ్‌లో హెడ్ చేతికి చిక్కాడు.ఆ తర్వాత వచ్చిన సూర్యకుమార్ యాదవ్(26) ధాటిగా ఆడి లక్ష్యాన్ని కరిగించాడు. మూడో వికెట్‌కు జాక్స్‌తో 52 రన్స్ రాబట్టి జట్టును గెలుపు దిశగా నడిపాడు. అయితే..13వ ఓవర్లో సూర్యను ఔట్ చేసిన కమిన్స్ ఈ జోడీని విడదీశాడు. అప్పటికి ముంబై విజయానికి 44 బంతుల్లో 42 రన్స్ కావాలంతే. క్రీజులో పాతుకుపోయిన జాక్స్‌ను సైతం ఔట్ చేసిన కమిన్స్ సన్‌రైజర్స్ అభిమానుల్లో ఆశలు రేపాడు. కానీ, హార్దిక్ పాండ్యా(21) తిలక్ వర్మ(18)లు పట్టుదలగా ఆడారు. కమిన్స్ బౌలింగ్‌లో రెండు బౌండరీలు బాదిన పాండ్యా.. హర్షల్ పటేలో ఓవర్లో 6, 4 సంధించాడు. విజయానికి ఒక్క పరుగు అవసరం కాగా.. పాండ్యా వెనుదిరిగగా.. నమన్ ధిర్(0) ఎల్బీగా ఔటయ్యాడు. అయితే.. తికల్ అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు.

## ముగ్గురు క్రికెటర్లపై వేటు వేసిన బీసీసీఐ



టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ బృందంలో ముగ్గురిపై బీసీసీఐ వేటు వేసింది. అసిస్టెంట్ బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్‌ని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇటీవలె ఆస్ట్రేలియాలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భారత జట్టు పేలవ ప్రదర్శన, డ్రెస్సింగ్ రూమ్ లీక్‌ల నేపథ్యంలో ముగ్గురి వేటు పడినట్లు తెలుస్తోంది.ఇక ఇటీవల ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమ్‌ఇండియా పేలవ ప్రదర్శనతో దారుణంగా విఫలమై 1-3 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. ఫలితంగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరే అవకాశాలు గల్లంతయ్యాయి. ఈ సిరీస్?లో రోహిత్, కోహ్లీ పేలవ ప్రదర్శనతో తీవ్రంగా నిరాశపరిచారు. కోహ్లీ పెర్త్ టెస్టులో సెంచరీ మినహా రాణించలేదు. ఆఫ్‌స్టంప్ ఆవల బంతిని వేటాడే తన బలహీనతను కొనసాగిస్తూ వికెట్లు సమర్పించుకున్నాడు. ఇలా ఈ సిరీస్‌లో ఎనిమిది సార్లు అతడు పెవిలియన్ బాట పట్టాడు. ఇక ఈ సిరీస్‌లో రోహిత్ ప్రదర్శన గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. అతడు ఆడిన మూడు టెస్టుల్లో చేసిన మొత్తం పరుగులు 31 మాత్రమే చేశాడు. ఈ క్రమంలోనే ఆటతీరుపై సమీక్ష చేపట్టిన బీసీసీఐ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. రాహుల్ ద్రవిడ్ అనంతరం భారత క్రికెట్ ప్రధాన కోచ్‌గా గంభీర్ బాధ్యతలు చేపట్టాడు. ఆ తర్వాత తనకు సహాయం అందించేందుకు ఇద్దరు అసిస్టెంట్ కోచ్‌లు, బౌలింగ్ కోచ్‌ను తీసుకున్నాడు. అభిషేక్ నాయర్‌తో పాటు నెదర్లాండ్ ఆటగాడు రైన్ టెన్ డస్కతేను అసిస్టెంట్ కోచ్‌లుగా పెట్టుకున్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్? మోర్నీ మోర్కెల్‌ను బౌలింగ్ కోచ్‌గా ఎంపికచేసుకున్నాడు. అయితే, ఫీల్డింగ్ కోచ్‌గా అంతకుముందున్న దిలీప్‌ను కొనసాగించాడు. నాయర్?, దస్కతే ఇద్దరూ గంభీర్?తో కలిసి ఐపీఎల్?లో కోల్?కతా నైట్ రైడర్స్? జట్టుతో కలిసి పనిచేశారు. అయితే, తాజా నిర్ణయంపై గౌతమ్ గంభీర్ నిర్ణయం ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. గంభీర్? కచ్చితంగా సపోర్ట్ స్టాఫ్ కావాలంటే బీసీసీఐ ఏం చేస్తుందో వేచి చూడాలని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## కుర్రాళ్లకు భలే ఛాన్స్.. ఆ ముగ్గురికి సెంట్రల్ కాంట్రాక్ట్

సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా తయారీపై భారత క్రికెటర్ నియంత్రణ మండలి కసరత్తు చేస్తోంది. ఇప్పటికే మహిళా క్రికెటర్ల వార్షిక కాంటాక్టులో యువకెరటాలకు ప్రాధాన్యం ఇచ్చిన బీసీసీఐ.. పురుషుల విషయంలో అదే సూత్రాన్ని అనుసరించనుంది. గత సీజన్ నుంచి నిలకడగా రాణిస్తున్న ముగ్గురు కుర్రాళ్లకు వార్షిక కాంట్రాక్టు అప్పగించేందుకు సిద్ధమవుతోంది. వీళ్లలో ఇద్దరు ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్‌లో అదరగొడుతున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో సూపర్ సెంచరీతో మెరిసిన తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి కూడా బీసీసీఐ పెద్దల దృష్టిలో ఉన్నాడని సమాచారం.ఐపీఎల్ 18వ సీజన్‌లో రికార్డు స్కోర్ కొట్టిన సన్‌రైజర్స్ ఓపెనర్ అభిషేక్ శర్మ



సెంట్రల్ కాంట్రాక్ట్ రేసులో అందరికంటే ముందున్నాడు. ఉప్పల్ మైదానంలో సుడిగాలి ఇన్నింగ్స్ ఆడిన ఈ హిట్టర్ 141 పరుగులతో వారెవ్వా అనిపించాడు. అంతకుముందు టీ20ల్లో భారత జట్టు తరఫున కళ్లు చెదిరే బ్యాటింగ్ చేశాడీ ఓపెనర్. దాంతో, అభిషేక్‌కు గ్రేడ్ సీ కాంట్రాక్ట్ దక్కనుందని టాక్. అదే జరిగితే.. ఈ పంజాబీ కుర్రాడు ఏడాదికి రూ. 1 కోటి వేతనంగా అందుకోనున్నాడు.



# ఫాలోవర్స్ ఉంటే ఏం లాభం?

అగ్ర కథానాయిక పూజాహెగ్డే ప్రస్తుతం 'రెట్రో' చిత్ర ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం మే 1న విడుదలకానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సోషల్‌మీడియా గురించి పూజాహెగ్డే ఆసక్తికరమైన కామెంట్స్ చేసింది. తనకు ఇన్‌స్టాగ్రామ్‌లో 3కోట్ల మంది ఫాలోవర్స్ ఉన్నారని, అంతమాత్రాన వారందరూ టికెట్లు కొని సినిమాలు చూస్తారని గ్యారంటీ ఇవ్వలేం కదా అని వ్యాఖ్యానించింది. 'సోషల్‌మీడియా చాలా భిన్నమైన ప్రపంచం. ఏది నిజమో నిర్ధారణ చేసుకోలేం. కొంతమంది తారలకు 50లక్షల మంది ఫాలోవర్స్ మాత్రమే ఉంటారు. కానీ బాక్సాఫీస్ వద్ద వాళ్ల సినిమాలకు మంచి వసూళ్లు లభిస్తాయి. అందుకే వృత్తిపట్ల అంకితభావంతో ఉంటూ బయటి వారి నుంచి సినిమా తాలూకు ఫీడ్‌బ్యాక్‌ను తీసుకోవాలి. అప్పుడే వాస్తవాలు తెలుస్తాయి' అని పూజా హెగ్డే చెప్పింది. ప్రస్తుతం ఆమె మాటలు వైరల్‌గా మారాయి. లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా 'రెట్రో' చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో సూర్య గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఈ సినిమా నిర్మాణంలో సూర్య భాగస్వామిగా ఉన్నారు




# రజనీ కూలీకి తెలుగులో డిమాండ్

సూపర్ స్టార్ రజనీకాంత్ నుండి సినిమా వస్తుందంటే చాలు ఇండియా వైడ్‌గా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చేస్తుంటారు. చాలా కాలం తర్వాత 'జైలర్' సినిమాతో సత్తా చాటి.. రజనీ మార్కెట్‌ని ఇండస్ట్రీకి తిరిగి పరిచయం చేశాడు. చివరగా 'వేట్టయాన్' చిత్రంతో ఆడియెన్స్ ముందుకు రాగా ఇప్పుడు 'కూలీ' చిత్రంతో రాబోతున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ పూర్తి కావచ్చింది. ఇప్పటికే రజనీకాంత్ కూడా తన షూటింగ్ పార్ట్ ను ముగించేశారు. మిగతా షూటింగ్ పార్ట్ ను లోకేష్ కనగరాజ్ త్వరగా పూర్తి చేసే పనిలో నిమగ్నం అయ్యారు. ఈ మూవీలో నాగార్జున ఓ కీలకమైన పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఈ మూవీ ఆగస్టు 14న విడుదల కానున్నట్లు చిత్రం బృదం వారు ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా.'కూలి' పై తెలుగు ప్రేక్షకులో కూడా భారీ అంచనాలు పెట్టుకున్నారు. దానితో సినిమా తెలుగు హక్కుల కోసం అత్యంత భారీ ధరను డిమాండ్ చేస్తున్నట్లు టాక్. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా తెలుగు వర్షన్ హక్కుల కోసం ఏకంగా రూ.40 కోట్ల వరకు మేకర్స్ డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో నిజం ఎంతుందో తెలియదు. దాదాపు ఈ మూవీ తెలుగు రాష్ట్రాల్లో రూ.80 కోట్లకు మించిన గ్రాస్ కలెక్షన్లను వసూలు చేయాలి. అలా అయితేనే టాలీవుడ్ బాక్స్ ఆఫీస్ దగ్గర హిట్ స్టేటస్‌ను అందుకునే అవకాశం ఉంటుంది.

# అదృష్టానికి అడ్రస్ ప్రూఫ్‌లా మారిన కృతి..

తెలుగు ఇండస్ట్రీకి ఉప్పెనలా దూసుకొచ్చి.. తక్కువ గ్యాప్‌లోనే శ్యామ్ సింగరాయ్, బంగార్రాజుతో హిట్స్ కొట్టేసింది కృతి శెట్టి. కానీ తర్వాతే ఆమె సినిమా తిరగబడింది.మాచర్ల నియోజకవర్గం, వారియర్, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, కస్టడీ.. గతేడాది మనమే ఫ్లాపులతో కృతి శెట్టి రేంజ్ ఢమాల్ అని పడిపోయింది. ఈమె చేతిలో ప్రస్తుతం తెలుగు సినిమాలేమీ లేవు.మనమే తర్వాత ఈమె వైపు చూడ్డమే మానేసారు తెలుగు మేకర్స్. తెలుగులో ఆఫర్స్ రాకపోయినా.. తమిళంలో మాత్రం అమ్మడి జోరు మామూలుడా లేదు. అక్కడ స్టార్స్‌తో వరస ప్రాజెక్ట్స్ చేస్తున్నారు కృతి.తాజాగా ప్రదీప్ రంగనాథన్‌తో నటిస్తున్న లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ షూటింగ్ పూర్తైంది. విఘ్నేష్ శివన్ ఈ సినిమాకు దర్శకుడు. జయం రవితో జీని సినిమాలోనూ కృతి శెట్టినే హీరోయిన్. అలాగే కార్తి హీరోగా నటిస్తున్న వా వాతియార్‌లోనూ నటిస్తున్నారు ఈ బ్యూటీ.వీటితో పాటు మరో రెండు తమిళ సినిమాలు కూడా కృతి చెంత చేరేలా ఉన్నాయి. గుర్తింపు తీసుకొచ్చిన టాలీవుడ్ ప్రస్తుతానికి పక్కనబెట్టినా.. పక్కనే ఉన్న కోలీవుడ్ మాత్రం అమ్మడికి అదిరిపోయే అవకాశాలు ఇస్తూ ప్రోత్సహిస్తుందన్నమాట.







# ఓటిటిలోకి వచ్చేసిన శివంగి చిత్రం

యంగ్ హీరోయిన్ ఆనంది, వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'శివంగి'. క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 7న ప్రేక్షకుల ముందుకు వచ్చి.. బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ థ్రిల్లర్ మూవీలో ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ లు అందించారు. బిగినింగ్ నుంచి ఎండింగ్ వరకు ప్రేక్షకుల్ని కట్టిపడేసే స్క్రీన్ ప్లే తో ఈ చిత్రం ప్రేక్షకులను కట్టిపడేసింది. ఇందులో భాగంగా తాజాగా ఎలాంటి ప్రకటన లేకుండా ఈ మూవీ అనూహ్యంగా అప్పుడే ఓటీటీలోకి వచ్చింది. 'శివంగి' మూవీ గురువారం నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ 'ఆహా' లో స్ట్రీమింగ్ అవుతుంది. తెలుగుతో పాటు తమిళ్ లో అందుబాటులోకి వచ్చింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ఆహా ఓటీటీ- సంస్థ వెల్లడించింది.. అలాగే 'ఒకరోజు. జీవితాంతం పోరాటం. సత్యభామ కథ మిమ్మల్ని ప్రతిదానికి ప్రశ్నించేలా చేస్తుంది. అది హత్యా లేక ఆత్మహత్యా?' అంటూ క్యాప్షన్ ఇచ్చారు.

# కేరళ సినిమా అవార్డుల ప్రదానం

## ది గోట్ లైఫ్‌కు 9 అవార్డులు




తిరువనంతపురం వేదికగా 54వ కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల వేడుక ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులు, ప్రముఖులు అంతా హాజరు కాగా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు అందించారు. ఇందులో భాగంగా 'ఆడుజీవితం' చిత్రానికి గాను స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు..అంతే కాదు ఈ చిత్రం మరో తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకొని సత్తా చాటింది. మలయాళ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఈ 'ఆడు జీవితం' (ది గోట్ లైఫ్) మూవీలో సౌదీలో కూలీలు పడే కష్టాలను చూపిస్తూ.. దర్శకుడు బ్లెస్సీ ఎంతో అద్భుతంగా తెరకెక్కించాడు. గత ఏడాది మార్చి 28న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ ఆడియెన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. ఎన్నో ఏళ్ళు కష్టపడి తీసిన ఈ చిత్రం అంచనాలకు తగ్గట్లుగా భారీ విజయం అందుకుంది. ఓవరాల్‌గా రూ.150 కోట్లకు పైగానే వసూళ్లు సాధించి మలయాళంలో అత్యధిక కలెక్షన్లు సాధించింది. ఈ చిత్రంలో అమలా పాల్ హీరోయిన్‌గా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసింది.'ఆడు జీవితం' చిత్రం ఇలా తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకోవడం హీరోకి ఎంతో గర్వకారణం అని అభినందించారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com